అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :248 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 16 - మార్చి - 2026

## ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారం.. టీడీపీ సంచలన నిర్ణయం



ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ అధిష్టానం బిగ్ షాక్ ఇచ్చింది. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆయన నిందితుడిగా ఉన్న నేపథ్యంలో సీరియస్ అయింది...

అమరావతి : ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ కు తెలుగుదేశం పార్టీ అధిష్టానం బిగ్ షాక్ ఇచ్చింది. మొయినాబాద్ డ్రగ్స్ కేసు లో ఆయన నిందితుడిగా ఉన్న నేపథ్యంలో సీరియస్ అయింది. రాజకీయంగా విమర్శలు చెలరేగడంతో ఆ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

## నెతన్యాహును వెంటాడి చంపుతాం




ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆచూకీపై వదంతులు వ్యాపిస్తున్న వేళ ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది.

ఆయన బతికి ఉంటే వెంటాడి మరీ అంతమొందిస్తామని సోషల్ మీడియాలో ప్రకటించింది.

ఢిల్లీ: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. మిగతా..2లో

## మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్




- పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు.
- పదవీ విరమణ ప్రయోజనాలు రాక పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆక్షేపించారు.

సిద్దిపేట్: మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్ చేసి సీఎం రేవంత్‌రెడ్డి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని విద్యాకమిషన్ రిపోర్టులో ఉందన్నారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
## కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.
- మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు.
- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మిగతా..2లో

## నేను మీ సోదరుడిని మీ ఆశీర్వాదం కావాలి..
## ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

ఎల్బీ స్టేడియంలో జరిగిన ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం, 4 శాతం రిజర్వేషన్లపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.




హైదరాబాద్: తమ ప్రభుత్వం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో మైనార్టీలకు సింహాభాగం ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (=వఝుత్ష్ర =వఎఎఎ) అన్నారు. ఇవాళ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో (×త్ఝుతీ ్ఖుతీఎ) సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రంజాన్ పవిత్ర మాసం సమాజంలో సఖ్యత, సోదర భావం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడిని మనమంతా కలిసి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు. మీ అందరి ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి అవసరం అన్నారు.

డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులు.. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

### మీకు అండగా ఉంటాం:

ఇవాళ వందలాది మంది మైనార్టీ యువతీ యువకులకు విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు తీసుకువచ్చిన

## వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వండి




- బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న కాంగ్రెస్ నేత రాహుల్

ఢిల్లి : ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లేఖ రాశారు. అందులో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ) వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈ పురస్కారం కాన్షీరామ్‌ను ఆరాధిస్తున్న లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. కాన్షీరామ్ భారత రాజకీయాల స్వభావాన్ని మార్చారని కొనియాడారు. తన ఉద్యమాల ద్వారా బహుజనులు, పేదలలో రాజకీయ అవగాహన పెంచారని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీకి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. మరోవైపు,

## రాహుల్ గాంధీ భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు

- బీజేపీని, ప్రధానిని వ్యతిరేకించే క్రమంలో, దేశాన్నీ రాహుల్ వ్యతిరేకిస్తున్నారు
- దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే ఏఐ సదస్సు వద్ద కాంగ్రెస్ నిరసన
- ఏఐ సదస్సు వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశమా - అమిత్ షా విమర్శలు



ఢిల్లి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారతదేశాన్ని, దాని ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఇటీవలె దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు వద్ద కాంగ్రెస్ యువజన విభాగం నేతలు చొక్కాలు లేకుండా నిరసనకు దిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదని హితవు పలికారు. విపక్షాలకు నిరసన తెలిపే హక్కు తప్పకుండా ఉంటుందని, కానీ ఏఐ సదస్సులాంటి చోట నిరసన తెలపడం సరికాదన్నారు. బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీలను వ్యతిరేకించే క్రమంలో, చివరకు భారతదేశాన్ని కూడా వ్యతిరేకించడాన్ని రాహుల్ గాంధీ మొదలుపెట్టారని అమిత్‌షా విమర్శించారు. ఆదివారం అసోంలోని గువహటిలో మిగతా..2లో

## ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందు మమత కీలక ప్రకటన
## పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనం పెంపు

- హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌లకు గుడ్ న్యూస్
- రూ.500 చొప్పున గౌరవ వేతనాన్ని పెంచిన
- ఇక నుంచి వారికి ప్రతినెలా రూ.2వేలు
- ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు



ఢిల్లి : బంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటన చేయడానికి కొన్నిగంటల ముందు సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌ల నెలవారీ గౌరవ వేతనాన్ని మరో రూ.500 చొప్పున పెంచుతున్నట్లు ఆమె వెల్లడించారు. దీని ప్రకారం ఇకపై బంగాల్‌లోని పురోహితులు, ముఅజ్జిన్‌లకు ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.2వేల గౌరవ వేతనం లభించనుంది. ఈమేరకు వివరాలతో ఎక్స్ వేదికగా సీఎం మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచే ఆదేశాన్ని ఇచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని ఆమె వెల్లడించారు. ఈ సమాజపు ఆధ్యాత్మిక, సామాజిక జీవితాల కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు ఎన్నో సేవలు అందిస్తున్నారని మిగతా..2లో

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...
## టీడీపీపై షర్మిల ఫైర్




- ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం.
- ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్...
## నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని



మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు మిగతా..2లో

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు




- రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లి : డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.

మొదటి పేజి తరువాయి

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్...
# నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...
# టీడీపీపై షర్మిల ఫైర్

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.ద

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు
# ఎంపీగా ఉండే అర్హత లేదు

పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని 'డ్రగ్స్ పార్టీ'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
# కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్

ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తయారు చేసిన నివేదిక అని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్ల నిధులుంటాయిగానీ, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చేందుకు రూ.10 వేల కోట్లు లేవా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు ఆదివారం ఒక్కరోజు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా హరీశ్‌రావు మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలు రాక పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆక్షేపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వచ్చే బడ్జెట్‌లో బకాయిల కోసం రూ.10వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## నేను మీ సోదరుడిని మీ ఆశీర్వాదం కావాలి..
# ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

4 శాతం రిజర్వేషన్లే కారణం అని సీఎం అన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ద్వారా ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. ప్రపంచంలో యుద్ధ పరిస్థితులు చూస్తున్నాం. భారత్‌లోని మన మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తారు. ఆ మాయలో మనం పడవద్దని అందరం కలిసి తెలంగాణను దేశంలోనే అభివృద్ధి పథం వైపు నడిపే ప్రయత్నం చేద్దామన్నారు. మైనార్టీల కోసం ఈ ప్రభుత్వం ఎంత వరకు అండగా ఉండాలో అంత వరకు అండగా ఉంటామన్నారు. మైనార్టీ నేత అజారుద్దీన్ ను మంత్రి వర్గంలోకి తీసుకున్నామని, మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన షబ్బీర్ అలీనీ ప్రభుత్వ సలహాదారుగా, 8 మంది మైనార్టీలను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించుకున్నామని క్రీడాకారులు సిరాజ్, నిక్కత్ జరీన్ ను గౌరవించుకున్నామని చెప్పారు. ఈ ఇఫ్తార్ విందులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారం..
# టీడీపీ సంచలన నిర్ణయం

డ్రగ్స్ కల్చర్‌పై ఉక్కుపాదం మోపుతున్న సమయంలో పూర్తి స్థాయిలో యాక్షన్ తీసుకోవాలని నిర్ణయించింది. ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించింది.ఈ మేరకు పుట్టా మహేశ్‌కు ఇంటిమేషన్ ఇచ్చింది. నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని నిర్ణయించింది. చట్టపరంగా మరింత స్పష్టత వచ్చిన తర్వాత పార్టీకి సంబంధించి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా సరే డ్రగ్స్ విషయంలో ఉపేక్షించమని ఆయన తెలిపినట్లు సమాచారం.

# నెతన్యాహును వెంటాడి చంపుతాం




నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది.ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చి 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందు మమత కీలక ప్రకటన- పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనం పెంపు

మొదటి పేజి తరువాయి

మమత కొనియాడారు. గౌరవ వేతనం కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు కొత్తగా సమర్పించిన అన్ని దరఖాస్తులనూ ఆమోదించామన్నారు. మత సామరస్యం, సంప్రదాయ వ్యవస్థలకు మద్దతు అనేవి తమ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన అంశాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతీ సామాజిక వర్గం, సంప్రదాయం వర్ధిల్లే అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సుసంపన్నమైన మన ఆధ్యాత్మిక వారసత్వానికి సంరక్షణకర్తలుగా వ్యవహరిస్తున్న పురోహితులు, ముఅజ్జిన్‌లు గౌరవ వేతనాలకు అర్హులని సీఎం మమత చెప్పారు.

## ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు

"మాది మా - మాటీ - మనుష్ ప్రభుత్వం. మేం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. ప్రభుత్వ విద్యాసంస్థల లక్షలాది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లోని ఎయిడెడ్ విద్యా సంస్థల ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన వాగ్దానాలను కూడా



నిలబెట్టుకున్నాం. వాళ్లంతా ఆర్‌ఓపీఏ 2009 కరవు భత్యం (డీఏ) బకాయిలూ 2026 మార్చి నెల నుంచి అందుకుంటారు. రాష్ట్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లోని మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలు అందుతాయి" అని సీఎం మమత వెల్లడించారు.

## సుప్రీం కోర్టు ఆదేశాల ఎఫెక్ట్

ఐదో వేతన సంఘం సిఫారసులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల చెల్లింపులు, ప్రయోజనాలలో సవరణలు చేసేందుకు రూపొందించిన మార్గదర్శకాలనే రివిజన్ ఆఫ్ పే అండ్ అలవెన్స్ (ఆర్‌ఓపీఏ) అంటారు. వీటిని అమలు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ బంగాల్‌కు చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆర్‌ఓపీఏ మార్గదర్శకాల ప్రకారం 2008 ఏప్రిల్ 1 నుంచి 2019 డిసెంబరు 31 వరకు పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం బకాయిలను ఉద్యోగులు, పెన్షనర్లకు అందించాలని కోరింది. ఉద్యోగ సంఘం వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, 2026 మార్చి 31లోగా 25 శాతం డీఏ బకాయిలను విడుదల చేయాలని బంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని 2025 మేలో ఆదేశించింది. మిగతా 75 శాతం డీఏ బకాయిలపై నిర్ణయాన్ని తీసుకోవడానికి నలుగురు రిటైర్డ్ జడ్జీలతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయమని బంగాల్ సర్కారుకు సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఈనేపథ్యంలో డీఏ బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు అందించాలని సీఎం మమత ఆదేశాలు జారీ చేశారు. ఈనెలలోనే వాళ్లందరికీ డీఏ బకాయిలు అందుతాయని వెల్లడించారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల వేళ ఉద్యోగులు, పెన్షనర్లను ప్రసన్నం చేసుకునేందుకే మమత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై ఈసీ ప్రకటన తర్వాత ఆదివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది

# రాహుల్ గాంధీ భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు

మొదటి పేజి తరువాయి

జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**రాహుల్ క్షమాపణ చెప్పకపోగా, నిరసనకారులను పొగిడారు**

"భారతదేశాన్ని ఏఐ విభాగంలో బలోపేతం చేసే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సదస్సును దిల్లీలో నిర్వహించాం. కానీ కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లిపోయి, అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. వాళ్లలాగే మేం కూడా రాజకీయాల్లో ఉన్నాం. గతంలో ప్రతిపక్షంగా పనిచేసిన అనుభవం సైతం మాకుంది. కానీ ఇలాంటి నిరసన కార్యక్రమాలను మేం నిర్వహించలేదు. ఏఐ సదస్సు అనేది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదు. యావత్ ప్రపంచం భారతదేశ ఏఐ టెక్నాలజీని, ఆవిష్కరణలను చూడటానికి, పెట్టుబడులు పెట్టడానికి ఆ సదస్సుకు వచ్చింది. దేశానికి ముఖ్యమైన ఆ సదస్సు దగ్గర కాంగ్రెస్ యువజన విభాగం నేతలు అర్ధనగ్నంగా నిరసన తెలిపినందుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పకపోగా, ఆ నిరసనలో పాల్గొన్నవాళ్లను ధైర్యవంతులని పొగిడారు. దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కాంగ్రెస్ ఆ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఏ బాధ్యతాయుత రాజకీయ పార్టీ కూడా అలా వ్యవహరించదని నేను భావిస్తున్నాను" అని అమిత్‌షా పేర్కొన్నారు.

## సత్తా ఉంటే బీజేపీని ఢీకొనండి

నిజంగా సత్తాయే ఉంటే నేరుగా ప్రజాక్షేత్రంలో బీజేపీని ఢీకొనాలని కాంగ్రెస్ పార్టీకి అమిత్‌షా సవాల్ విసిరారు. ఏఐ సదస్సు లాంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల వద్ద నిరసనలకు దిగుతూ భారతీయ యువతకు అవకాశాలను కాంగ్రెస్ తగ్గిస్తోందన్నారు. అనవసరమైన చోట్ల ప్రతాపాన్ని చూపిస్తున్న రాహుల్ గాంధీ, పార్లమెంటు నుంచి మాత్రం పారిపోతున్నారని కేంద్ర హోంమంత్రి విమర్శించారు. ఇలా చేస్తున్నందుకు భారత ప్రజలు రాహుల్‌ను క్షమించరన్నారు.

## ఆరోగ్య రంగంలో అసోం స్వయం సమృద్ధి

"అసోంను ఆరోగ్య రంగంలో వికసిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం హిమంత బిస్వ శర్మ చాలా శ్రమిస్తున్నారు. ఆయన శ్రమ వల్లే ఇప్పుడు అసోం ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధిని సాధించింది. అసోం ప్రజలు మెరుగైన వైద్యం కోసం రాష్ట్రం దాటి వెళ్లకుండా స్థానికంగానే వైద్య వసతులను కల్పించాలనేది తన లక్ష్యమని సీఎం హిమంత నాతో చెప్పారు. బంగాల్, ఈశాన్య రాష్ట్రాల పేద రోగులకు



మెరుగైన వైద్యాన్ని అందించే స్థాయికి అసోంను తీసుకెళ్లాలనే విజన్‌తో హిమంత ఉన్నారు. గతంలో అసోం ప్రజలు క్యాన్సర్ చికిత్స కోసం చెన్నై, ముంబయి, కర్ణాటక, దిల్లీలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఆ చికిత్సను పొందుతున్నారు" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు.

# వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వండి

మొదటి పేజి తరువాయి

బీఆర్ అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పును బీజేపీ ప్రభుత్వం పునరావృతం చేయొద్దని, కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు.

'బహుజనులు, పేదల్లో రాజకీయ అవగాహన పెంచిన వ్యక్తి కాన్షీరామ్'

"ఈ రోజు మనం కాన్షీరామ్ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆయనకు మరణానంతరం భారతరత్న ఇవ్వాలని అభ్యర్థిస్తూ ప్రధాని మోదీకి లేఖ రాస్తున్నాను. కాన్షీరామ్ భారత రాజకీయాల స్వభావాన్ని మార్చారు. తన ఉద్యమాల ద్వారా బహుజనులు, పేదలలో రాజకీయ అవగాహన పెంచారు. బహుజనుల ఓటు, గొంతుక, ప్రాతినిధ్యం ముఖ్యమైనదని చాటిచెప్పారు. ఈ దేశం అందరికీ సమానంగా చెందుతుందని గుర్తు చేశారు. కాన్షీరామ్ ప్రయత్నాల కారణంగా ప్రజా జీవితంలోకి రావాలని ఎప్పుడూ ఆలోచించని చాలా మంది న్యాయం, సమానత్వాన్ని సాధించడానికి రాజకీయాలను ఒక మార్గంగా చూడటం ప్రారంభించారు" అని మోదీకి రాసిన లేఖలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## దేశ ప్రజాస్వామ్య పునాదులకు కాన్షీరామ్ బలోపేతం చేశారు : రాహుల్

భారత రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమానత్వం, గౌరవం, భాగస్వామ్యాన్ని అందిస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. కాన్షీరామ్ తన జీవితాన్ని సమాజంలోని అట్టడుగున ఉన్నవారికి ఈ విషయాన్ని తెలియజేయడానికి అంకితం చేశారని కొనియాడారు. కాన్షీరామ్ భారత ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేశారని గుర్తు చేశారు.

చాలా ఏళ్లుగా దళిత మేధావులు, నాయకులు, కార్యకర్తలు కాన్షీరామ్‌ను భారతరత్నతో సత్కరించాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. వారి డిమాండ్ సరైనదేనని తాను భావిస్తున్నానని అన్నారు. "ఇటీవల నేను ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాను. అక్కడ ఉన్న నాయకులు, సభలో పాల్గొన్నవారు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్‌ను బలంగా పునరుద్ఘాటించారు. కాన్షీరామ్‌కు మరణానంతరం భారతరత్నను ప్రదానం చేయడం ద్వారా దేశానికి ఆయన చేసిన అపారమైన సేవలను గుర్తించినట్లవుతుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలనే నా అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆశిస్తున్నాను" అని రాహుల్ తెలిపారు.

## రాజ్యాంగం ప్రమాదంలో ఉంది: రాహుల్

అంతకుముందు బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసించారు. పేదలు, దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంత పోరాటం, అంకితభావం తమకు ప్రేరణ అని రాహుల్ అన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వారు స్వయంగా దానిని అణగదొక్కడానికి చూస్తున్నారని ఆరోపించారు. "బహుజనుల ఐకాన్ కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయనకు గౌరవపూర్వక నివాళులు. పేదలు, దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంత పోరాటం, అంకితభావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. రాజ్యాంగమే దళితులు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాల నిజమైన బలం అని ఆయన విశ్వసించారు. ఆ రాజ్యాంగమే నేడు ప్రమాదంలో ఉంది. అధికారంలో వాటా లేకుండా న్యాయం అసాధ్యం. ఇది కాన్షీరామ్ శాశ్వత సందేశం. బహుజన సమాజం రాజ్యాంగ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. ఎల్లప్పుడూ నిలుస్తూనే ఉంటుంది."
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ

సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాటానికి కాన్షీరామ్ చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, సమాజంలోని దళిత, అణగారిన, దోపిడీకి గురైన వర్గాలకు బలమైన గొంతుకైన కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయనకు వినయపూర్వకమైన నివాళి అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. బహుజనుల ఐకాన్, సామాజిక సంస్కర్త అయిన కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులని కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని మాయావతి డిమాండ్

బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఆ పార్టీ అధినేత్రి, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం మాయావతి డిమాండ్ చేశారు. బీఆర్ అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పును బీజేపీ చేయవద్దని కోరారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. "ఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ బహుజనుల గురించి మాట్లాడుతాయి. కానీ వారి అభ్యున్నతి కోసం చాలా అరుదుగా పనిచేస్తాయి. ముస్లిం సమాజం ఈ పార్టీలకు దూరమైంది. బ్రాహ్మణ సమాజం బీఎస్పీతో జతకట్టడంతో ఎస్పీ రాజకీయ, కుల వైరం తీవ్రమైంది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్‌ను భారతరత్నతో సత్కరించని కాంగ్రెస్ పార్టీలాగే, కేంద్రంలోని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం బహుజన నాయకుడు కాన్షీరామ్‌ని భారతరత్నతో సత్కరించడంలో ఇక ఆలస్యం చేయకూడదు. రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా దేశంలో సమ సమాజాన్ని సృష్టించడంలో కాన్షీరామ్ చేసిన కృషి చరిత్రాత్మకమైనది. ఈ కారణంగా ఆయన ప్రజల హృదయాల్లో బతికే ఉన్నారు" అని మాయావతి పేర్కొన్నారు.

# రణరంగంలో ఏఐ తంత్రం!

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాల ఉమ్మడి దాడి- కృత్రిమ మేధ, ఎనలిటిక్స్ కలగలిసి ఆధునిక రణతంత్రాన్ని ఎంతలా మార్చేశాయో తెలియజేస్తోంది. యుద్ధంలో ఏఐ పాటవం ప్రపంచ వ్యాప్తంగా భద్రతా నిపుణులనూ, అంతర్జాతీయ సంబంధాల నిర్వాహకులనూ విశేషంగా ఆకర్షిస్తోంది. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యకు దారితీసిన దాడిని విజయవంతం చేయడంలో ఇజ్రాయెల్ గూఢచారి సంస్థ మొసాద్‌తో పాటు సైబర్ పోరాట విభాగమైన యూనిట్-8200 వంటి నిగూఢ సంస్థలూ కీలక పాత్ర పోషించాయి. ఇరానీ సైన్యాధికారులు, ప్రభుత్వాధికారులు, శాస్త్రవేత్తలు, మత నాయకులతోపాటు ఇతరత్రా ప్రముఖులపైనా 2000 సంవత్సరం నుంచే మొసాద్ నిఘా వేసి ఉంచింది. అక్కడి టెహ్రాన్, నటాంజ్, కోమ్, ఇస్ఫహాన్, షిరాజ్, తాబ్రిజ్ వంటి ప్రధాన నగరాల్లో ఎలక్ట్రానిక్ నిఘా, ఫోన్ సంభాషణలు, ట్రాఫిక్ కెమెరా ఫుటేజ్‌ల ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ వస్తోంది. వాహన రిజిస్ట్రేషన్ నంబర్లు, డ్రైవర్ల గుర్తింపు, పార్కింగ్ స్థలాలు, నాయకుల అంగరక్షకుల డ్యూటీ వేళల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోంది. చివరికి ఇరాన్ నేతల కదలికలను గోప్యంగా ఉంచడం కోసం వాహనాలను ఎప్పటికప్పుడు మారుస్తున్న సమాచారాన్ని సైతం దక్షిణ ఇజ్రాయెల్‌లోని సర్వర్‌లలో భద్రపరిచారు. ఇరాన్ నాయకుల భేటీ స్థలాలు, సమయాలు, అజెండా తదితర వివరాలనూ ఆ సర్వర్లలో ఉంచారు. ఇజ్రాయెలీలు దాడి చేయడానికి ముందు ఖమేనీ నివాసం సమీపంలోని మొబైల్ టవర్లను స్తంభింపజేశారు. దాడి విషయం భద్రతా సిబ్బందికి వెంటనే తెలియకుండా నిరోధించడానికే అలా చేశారు. ఆరోజు ఖమేనీ సమావేశ సమయం మారినా, వెంటనే పసిగట్టి దాడి సమయాన్ని మార్చేశారు. 'మాకు జెరూసలేం గురించి ఎంత బాగా తెలుసో, టెహ్రాన్ గురించీ అంతే క్షుణ్నంగా తెలుసు'నని ఒక ఇజ్రాయెల్ అధికారి వ్యాఖ్యానించారంటే వారి నిఘా సత్తా ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.

## క్షణాల్లో విశ్లేషణ

గూఢచారులు, నేతల మధ్య సందేశాలు, సంభాషణలతో పాటు ఉపగ్రహాల ద్వారా ఇరాన్ గురించి ఇజ్రాయెల్ సేకరించిన అపారమైన డేటాను మానవ సిబ్బంది విశ్లేషించడం అసాధ్యం. అందుకని డేటాను ప్రాసెస్ చేసి, త్వరగా నిర్ణయాలు తీసుకోవడానికి కృత్రిమ మేధ(ఏఐ), అడ్వాన్స్‌డ్ డేటా అనలిటిక్స్‌ను ఇజ్రాయెల్ వినియోగించింది. గతంలో గాజా యుద్ధంలో గాస్పెల్, లావెండర్ వంటి ఏఐ వ్యవస్థలను ఉపయోగించిన ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో మాత్రం అమెరికా సాయం తీసుకుంటోంది. అగ్రరాజ్యానికి చెందిన 'పాలంటిర్స్ మావెన్' అనే రహస్య వేదిక ద్వారా ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐని ఉపయోగించి ఇరాన్‌లోని వ్యక్తులు, స్థావరాలపై గురితప్పకుండా దాడులు చేసింది.



మానవశక్తికి సాధ్యంకాని రీతిలో ఈ ఏఐ సాధనాలు భారీ సమాచారాన్ని క్షణాల్లో విశ్లేషించగలవు. గూఢచారులు, ఉపగ్రహ చిత్రాలు, సిగ్నల్స్, కమ్యూనికేషన్ల ద్వారా సేకరించిన సమాచారాన్ని 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' సమయంలో ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐ విశ్లేషించింది. దాంతో యుద్ధనిపుణులు సమాచార సేకరణ-కార్యాచరణ మధ్య 'కిల్‌చైన్' సమయాన్ని గణనీయంగా తగ్గించగలిగారు. 'కిల్‌చైన్' అనేది సైన్యం అనుసరించే దశలవారీ యుద్ధ ప్రక్రియ: శత్రు లక్ష్యాలను గుర్తించడం, ప్రత్యర్థి సమాచారాన్ని విశ్లేషించడం, దాడికి నిర్ణయం తీసుకోవడం, దాన్ని అమలు చేయడమనే అంచెలు ఇందులో ఉంటాయి. డేటా విశ్లేషణ, నిఘా సమాచార సేకరణ, వ్యూహాత్మక అంచనాలు, కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగించడం వంటి అంశాల్లో ఏఐ ఎంత కీలకమో ప్రస్తుత యుద్ధం నిరూపించింది. సైనిక విశ్లేషకులకు వివిధ వర్గాలు, సాధనాల ద్వారా అందిన సమాచారాన్ని విశ్లేషించి, శత్రువుపై విరుచుకుపడేందుకు అధునాతన సాంకేతికతలు ఎంతో సాయపడ్డాయి. అమెరికా, ఇజ్రాయెల్‌లు విస్తృతంగా డేటాను మదింపు చేయడం ద్వారా ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాల గురించి స్పష్టమైన చిత్రాన్ని రూపొందించుకున్నాయి. ఇజ్రాయెల్ నుంచి ఇరాన్‌కు క్షిపణి ప్రయాణించే సమయాన్ని సైతం లెక్కించి, గురితప్పకుండా దాడులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ అంచనాల ఆధారంగానే బంకర్-బస్టర్ బాంబులు కూర్చిన క్షిపణులను ప్రయోగించి ఇరాన్‌లో కీలక నేతలను మట్టుపెట్టగలిగారు.

## భారత్ ఎక్కడుంది?

అమెరికా, ఇజ్రాయెల్ తరహాలో ఆటోమేటిక్ దాడి నిర్ణయాల కోసంగానీ, 'కిల్‌చైన్'ను వేగవంతం చేయడానికిగానీ ఇండియా ఏఐని ఉపయోగించిన సందర్భం లేదు. ప్రస్తుతం దేశ సైనిక కార్యకలాపాల్లో ఏఐ వినియోగం రక్షణ, విశ్లేషణ, అనుకరణ వంటి కొన్ని విభాగాలకే పరిమితమైంది. యుద్ధానికి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ మనుషులే తీసుకుంటున్నారు. భారతీయ 'సాక్షం', 'ఆకాశతీర్' వంటి ఏఐ వేదికలు నిఘా, యుద్ధరంగ విశ్లేషణ, రక్షణ సమన్వయంపై దృష్టి పెడుతున్నాయి. డీఆర్‌డీవోకు చెందిన కృత్రిమమేధ, రోబోటిక్స్ కేంద్రం వంటి సంస్థలు ఉపగ్రహాలు, డ్రోన్ల ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించే వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాయి. డీసీఎక్స్ సిస్టమ్స్, అవాంటెల్, జెన్ టెక్నాలజీస్, సోలార్ వంటి ప్రైవేట్ సంస్థలు సైతం ముప్పును గుర్తించే సాధనాల రూపకల్పనలో సహకరిస్తున్నాయి. చైనా, పాకిస్థాన్‌ల నుంచి ఎదురయ్యే ముప్పుతో పాటు ఉగ్రవాద దాడులను సమర్థంగా ఎదుర్కోవడానికి స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ అప్లికేషన్లను ఇండియా వెంటనే అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. అమెరికా 'ప్రాజెక్ట్ ఎథీనా', 'సెంటినెల్ సైబర్' వంటి ఏఐ వ్యవస్థలను... ఇజ్రాయెల్ ఏమో 'ఐరన్ విజన్' వంటి వాటిని యుద్ధ రంగంలో వాడుతోంది. ఆత్మనిర్భర్ భారత్ కింద ఇండియా వీటిని అధ్యయనం చేసి, మెరుగైన స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలి. అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ సంఘర్షణ... సమాచారాన్ని ఏఐతో విశ్లేషించడం ద్వారా సునిశితమైన దాడులను అత్యంత లాఘవంగా పూర్తిచేయవచ్చని నిరూపిస్తోంది. భారత్ కూడా మానవ నిఘాను అత్యాధునిక కృత్రిమ మేధ, అత్యంత కచ్చితత్వంతో దాడులు చేపట్టే వ్యవస్థలతో అనుసంధానించాల్సి ఉంది. అయితే, రాత్రికి రాత్రే ఇది ఏర్పాటు కాదు కాబట్టి, అందుకు ఇప్పటి నుంచే గట్టి కృషి జరగాలి.

# మక్తల్ మున్సిపాలిటీలో నిర్లక్ష్యం పరాకాష్ట

బిజెపి నాయకులు బ్యాటరీ రాజు





**విజేత కృష్ణ :** మక్తల్ మండలకేంద్రంలో మక్తల్ టౌన్‌లోని అంతర్జాతీయ రహదారి 167 నేషనల్ హైవేపై స్వామి వివేకానంద చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు స్ట్రీట్ లైట్లు లేక రాత్రి సమయంలో పూర్తిగా చీకటి రాజ్యమేలుతోంది నైట్ సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్లే ప్రజలు, అలాగే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సాధారణంగా స్ట్రీట్ లైట్లు ఉన్నప్పటికీ రాత్రి సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్లేటప్పుడు కుక్కలు దాడి చేస్తాయేమో అని ప్రజలు భయపడుతూ వెళ్తున్నారు. అలాంటప్పుడు ఇప్పుడు స్ట్రీట్ లైట్లు కూడా లేక పూర్తిగా చీకటి ఉంటే, కుక్కలు ఎదురైతే ప్రజలు తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇక ఈ నేషనల్ హైవేకు రెండు వైపులా ఉన్న షాపులు స్ట్రీట్ లైట్లు పనిచేస్తున్న సమయంలోనే కొన్నిసార్లు దొంగతనాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. మరి ఇప్పుడు ఇలా స్ట్రీట్ లైట్లు లేక చీకటిగా ఉన్నప్పుడు ఆ షాపుల భద్రత పరిస్థితి ఏమిటి అని అనుకోకుండా ఏదైనా షాపు దొంగతనానికి గురైతే బాధ్యత ఎవరిది ఆ షాపు యజమాని నష్టపోతే అతడిని ఎవరు ఆదుకుంటారు అని అలాంటి సంఘటనలు జరగకూడదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు స్ట్రీట్ లైట్లు ఒకసారి రిపేర్ చేస్తే సాధారణంగా నెలలు, సంవత్సరాలు పనిచేయాలి. కానీ ఇక్కడ మాత్రం నెలలో నాలుగు--ఐదు సార్లు చెడిపోతున్నాయి. ఇన్ని సార్లు పని చేసినా సరిగా ఉండకపోవడానికి కారణం ఏమిటి పని చేసే వర్కర్ల లోపమా లేక సరైన మెటీరియల్ ఇవ్వకపోవడమా లేక ఇది నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా లేక మున్సిపల్ అధికారుల వైఫల్యమా ప్రజల ప్రాణాలకు విలువ లేదా ప్రజలు వేసిన ఓట్లతో ఎన్నికై ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న పాలకులు ఈ సమస్యపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు అని ఈ నిర్లక్ష్యానికి అసలు కారణం ఎవరు ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా వెంటనే స్ట్రీట్ లైట్లు సరిచేసి ప్రజల భద్రతను కాపాడాలని మక్తల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# కొనుగోలులో భారీ ధరలు -- అమ్మకంలో తక్కువ ధరలు

దళారుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

మాజీ టీడీపీ మండల కన్వీనర్ గండికోట రామసుబ్బయ్య



**విజేత,ప్యాపిలి :** అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిన ఎన్డీఏ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులను కారణంగా చూపుతూ ఇక్కడి వ్యాపారస్తులు, దళారులు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రైతులు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు ఇతర సామగ్రి కొనుగోలు చేయడానికి వెళ్తే యుద్ధం పేరుతో విపరీతంగా ధరలు పెంచి అమ్ముతున్నారు. అదే సమయంలో రైతులు పండించిన పంటలను అమ్మడానికి మార్కెట్‌కు తీసుకెళ్తే "ఎగుమతులు ఆగిపోయాయి" అని చెప్పి చాలా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. రైతులకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసే సమయంలో రెట్టింపు ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కానీ రైతు పండించిన పంటకు మాత్రం సరైన ధర దక్కడం లేదు. కాబట్టి కూటమి ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి, మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలు మరియు దళారుల దోపిడీని అరికట్టి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఘనంగా శ్రీరుక్మిణి పాండురంగ ఆలయ వార్షికోత్సవం

**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని శ్రీరుక్మిణి పాండురంగ ఆలయ 15వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అర్చకుల వేదమంత్రాలలో శ్రీరుక్మిణి పాండురంగడికి అభిషేకం,అలంకరణ, పూజాకార్యక్రమాలు నిర్వహించి మహాహారతి ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం శంశోద్దీన్ పూర్ గ్రామానికి చెందిన టోపాల గోపాల్ కు మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మంజూరు అయిన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,ఉప సర్పంచ్ తుకారాం చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యుడు ప్రకాష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్, కార్యకర్తలు నందం విఠల్, అబ్బెంద మణయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదానం

**విజేత,బెల్లంపల్లి :** అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదానాలకంటె-అన్నదానం గొప్పదనీ ఆదివారం రోజున బెల్లంపల్లి కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 ఏప్రిల్ 5న ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 372వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కీ శే దంగేటి నాగ దుర్గ ప్రసాద్ జ్ఞాపకార్థంగా వారి మందమర్రి మిత్రులు ముడుపు సాండి చారి అర్ష ప్రవీణ్, రెడ్డి రాజుల సాయి, కంది ప్రదీప్, బొజనపెల్లి రంజిత్, అకుల వాసు నాయుడు, తొట సురేందర్, దుమ్మని రాకేష్, చింతకింది కిట్టు, కాంపెల్లి శివకుమార్ సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 372వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో దాతలు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నేవరం తిరుమల చారి, కెశబోయిన రఘు,ఖధీర్,యం డి యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం -- గ్రామ పరిశుభ్రతకు వారు అసలైన హీరోలు





**విజేత మెదక్ :** గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో ప్రతిరోజూ కష్టపడుతున్న పారిశుద్ధ కార్మికులను గౌరవిస్తూ పాపన్నపేట మండలం అన్నారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని భాగంగా ఆదివారం నాడు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమాజ ఆరోగ్యానికి పునాది అయిన పరిశుభ్రతను కాపాడుతూ నిత్యం సేవలు అందిస్తున్న పారిశుద్ధ కార్మికుల కృషిని గుర్తించి వారిని శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై పారిశుద్ధ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామం అందంగా, పరిశుభ్రంగా ఉండేందుకు వారు చేస్తున్న సేవలు అమూల్యమని కొనియాడారు. ప్రతిరోజూ ఉదయం వేళల్లోనే గ్రామ వీధులు, కాలువలు, చెత్త కుండీలు శుభ్రం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం వారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు సమాజానికి కనిపించని హీరోలని అన్నారు. వారు నిశ్శబ్దంగా చేస్తున్న సేవల వల్లే గ్రామం పరిశుభ్రంగా, అందంగా కనిపిస్తోందని తెలిపారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ విధులను నిర్వర్తిస్తూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రజలు భయంతో బయటకు రావడానికి కూడా వెనుకంజ వేసినప్పటికీ పారిశుద్ధ కార్మికులు మాత్రం గ్రామ వీధులు, కాలనీలు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేశారని అన్నారు. వారి సేవలు సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సినవని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు శాలువాలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందజేశారు. గ్లౌవ్స్, మాస్కులు, యూనిఫామ్‌లు వంటి వస్తువులను అందించడం ద్వారా వారి పనిని మరింత సురక్షితంగా చేయాలని నిర్ణయించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు గ్రామ అభివృద్ధికి పునాది లాంటి వారని పేర్కొన్నారు. గ్రామం శుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయడం ద్వారా పారిశుద్ధ కార్మికుల పనిని సులభతరం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సన్మానం చేసినందుకు గ్రామ పంచాయతీకి మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సన్మానాలు తమకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని, గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. గ్రామ యువత, మహిళా సంఘాలు కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు స్వచ్ఛత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ సెక్రెటరీ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో పారిశుద్ధ కార్మికులను చప్పట్లతో అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడం ద్వారా సమాజంలో వారికి ఉన్న ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది. పరిశుభ్రమైన గ్రామం -- ఆరోగ్యకరమైన సమాజం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కరాటే శిక్షణ పొందడం వల్ల శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది







విక్టరీ చోటో ఖాన్ కరాటే అసోసియేషన్ డూ ఇండియా ఫౌండర్ ఆర్.మల్లికార్జున గౌడ్.

విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** కరాటే శిక్షణ పొందడం వల్ల శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని విక్టరీ చోటో ఖాన్ కరాటే అసోసియేషన్ డూ ఇండియా ఫౌండర్ ఆర్.మల్లికార్జున గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మార్కెట్ యార్డ్ లో ఆదివారం ఉదయం కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు సీనియర్ కరాటే మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడ్ టెస్ట్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్టరీ చోటో ఖాన్ కరాటే అసోసియేషన్ డూ ఇండియా ఫౌండర్ ఆర్.మల్లికార్జున గౌడ్ హాజరై విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా బెల్టులు ప్రధానం చేసి, సర్టిఫికెట్లు అందించారు. నేషనల్ స్టైల్ చీఫ్ ఫౌండర్ చీఫ్ ఎగ్జామినర్ బెల్ట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ కు 10 మంది విద్యార్థులు, ఎల్లో బెల్ట్ నుండి ఆరంజ్ బెల్ట్ కు 15 మంది, ఆరెంజ్ బెల్ట్ నుండి గ్రీన్ బెల్టుకు ఐదుగురు విద్యార్థులు, గ్రీన్ బెల్ట్ నుండి బ్లూ బెల్ట్ కు ఐదుగురు విద్యార్థులు, బ్లూ బెల్ట్ నుండి బ్రౌన్ బెల్ట్ కు పదిమంది విద్యార్థులు, బ్రౌన్ బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ విద్యార్థులు మొత్తంగా సుమారు 50 నుండి 60 మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందారు. ఈ సందర్భంగా మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ...కరాటే శిక్షణ పొందడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, స్వీయ రక్షణ, శారీరక బలం, సమతుల్యత పెరుగుట, క్రమశిక్షణ, సమయ పాలన, స్నేహం, ఒత్తిడి తగ్గుతుంది, శిక్షణ పొందడం వల్ల జీవితంలో విజయం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఎం.వెంకటేష్, కె.వెంకటేష్, డి.మహేష్, జస్వంత్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** దళితుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, వారికి జనసేన అండగా నిలుస్తుందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం, మోదుగగుంట గ్రామానికి చెందిన 30 కుటుంబాలు సిద్ధ వీరన్న ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో వీరిని జనసేన కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీలో కులం, మతం అనే భావనకు అవకాశం లేదని,ఆందరూ జనసైనికులే నని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయాల గురించి ఆ వర్గాల ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి దళితవాడలలో అభివృద్ధి లేకుండా చేశారని విమర్శించారు. అంబేద్కర్ విదేశీ విద్యను రద్దుచేసి విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారన్నారు. దళితులకు అన్యాయం చేసిన వైసీపీని నమ్మవద్దన్నారు. మెరుగైన సమాజం కోసం కులాలకు మతాలకు అతీతంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి జనసేన పార్టీ కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో గతంలో ఏ నాయకుడు చేయని విధంగా పవన్ కళ్యాణ్ వారికి విద్య, వైద్యం తదితర మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో రోడ్లు డ్రైనేజీలు నిర్మించి అభివృద్ధి చేస్తామన్నారు. తాడేపల్లిగూడెం జనసేన పార్టీలో దళితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి మోసపూరిత ప్రలోభాలకు గురికావద్దని, ఆ పార్టీలో కొనసాగుతున్న దళిత సోదరులు పునరాలోచన చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో తెన్నేటి జగ్జీవన్ రావ్, చాపల రమేష్, అయినపర్తి రాజు, అయినపర్తి ప్రభాకర్, అయినపర్తి ఏడుకొండలు, ఎలిసెట్టి ఆదిత్య, దూలపల్లి శివ, అయినపర్తి ఏసు, ఉండ్రాజు వరపు రామారావు, మాండ్రీ యేసు, గద్దం చిన్న బుచ్చయ్య, అయినపత్తివెంకటరావు, అయినపర్తి అశోక్, ఉండ్రాజువరపు రాంబాబు పాల్గొన్నారు.



12 ఏళ్ల తర్వాత అమ్మవారి జాతర.

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి

# దండాలమ్మ.... బలుసులమ్మ





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ఆధ్యాత్మిక శోభతో పట్టణం పులకించిపోతోంది. దశాబ్ద కాలం పైగా ఎదురుచూస్తున్న శుభఘడియలు రానే వచ్చాయి. స్థానిక గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. సరిగ్గా 12 ఏళ్ల తర్వాత జరుగుతున్న మహోత్సవం కావడంతో భక్తులలో ఎనలేని ఉత్సాహం నెలకొంది. ఈ జాతరలో ఒక అరుదైన విశేషం చోటుచేసుకుం ది. 12 ఏళ్ల క్రితం బలుసులమ్మ అమ్మవారి జాతర జరిగిన సమయంలో బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ జాతరను అత్యంత వైభవంగా జరిపించారు. మళ్లీ ఇన్నాళ్లకు, ఆయన ప్రభుత్వ విప్ హోదాలో ఉండగానే ఈ మహా జాతర పునరావృతం కావడం యాదృచ్ఛికమైనా ఒక విశేషంగా పట్టణ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆయన హయాంలోనే అమ్మవారి సేవలో పట్టణం పులకించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బొలిశెట్టి శ్రీనివాస్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడా చిన్న లోటుపాట్లు లేకుండా, 12 ఏళ్ల క్రితం నాటి వైభవాన్ని మించేలా జాతరను నిర్వహించాలని అధికారులకు, కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే పర్యవేక్షణలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజిబాబు నేతృత్వంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ స్థానికుల్లో భక్తి భావాన్ని రెట్టింపు చేస్తోంది. జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మిన్నంటు తున్నాయి. ఈ నెల 22వ తేదీ వరకు నిత్య హోమాలు, విశేష కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో పట్టణం అంతా ఒక దివ్యమైన అనుభూతిని పొందుతోంది. అమ్మవారిని దర్శించుకుని తమ కోర్కెలు తీర్చమని వేడుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. జాతరను పురస్కరించుకుని పట్టణమంతా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో కాంతులీనుతోంది. పట్టణంలోని నలుమూలలా ఏర్పాటు చేసిన ఈ వెలుగులు రాత్రి వేళల్లో పట్టణాన్ని ఇంద్రలోకాన్ని తలపించేలా చేస్తున్నాయి. ఈ వేడుక కోసం కేవలం స్థానికులే కాకుండా, విదేశాల్లో స్థిరపడిన పట్టణ ప్రజలు సైతం తమ సొంత ఊరికి చేరుకుంటున్నా రు. 12 ఏళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ మహా సంబరంలో భాగస్వాములు కావాలనే తపన ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది. భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎమ్మెల్యే సూచనల మేరకు యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంది. ఎండ తీవ్రత దృష్ట్యా చలువ పందిళ్లు, నిరంతర తాగునీటి సదుపాయం కల్పించారు. క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, పటిష్టమైన పోలీస్ బందోబస్తు, నిరంతరాయంగా ప్రసాద వితరణ మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తానికి, "దండాలమ్మ బలుసులమ్మ" అంటూ భక్తులు చేస్తున్న నామస్మరణతో తాడేపల్లిగూడెం ఆధ్యాత్మిక నగరంగా మారిపోయింది.

# మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మీకి నివాళులు





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ మహిళా జిల్లా నాయకురాలు గోనెల విజయలక్ష్మీ దశదిన కర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలగూడెం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంబాని చంద్రశేఖర్, ఇల్లందు ఏం ఎల్ ఏ కోరం కనకయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్ , రంగిశెట్టి కోటేశ్వర రావు, పసుపులేటి నాసరయ్య,యాస రామారావు, చింతలపూడి వెంకన్న, చింతలపూడి శేఖర్, పసుపులేటి లక్ష్మీ మరియు దాసరి బాలకృష్ణ తదితరులు పాల్గొని జిల్లా పరిషత్ తను చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కూతురు ఆకుల కరుణ, అల్లుడు రవి మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి సానుభూతి తెలియచేసారు.

# ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి.

ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు.

కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు.

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ**

గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** కప్పపహాడ్ గ్రామంలో శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి 23వ కళ్యాణ వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి 23వ కళ్యాణ వార్షిక మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ బూడిద రాజిరెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి సత్తయ్య ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బూడిద రాఘవేందర్ రెడ్డి వచ్చిన భక్తులకు అన్నప్రసాదలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వెంకటేశ్వర స్వామి అనుగ్రహం వల్ల కప్పపాడు గ్రామం తో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతుని కృప కటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, మాజీ జెడ్పిటిసి మైపాల్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య, ఉప సర్పంచ్ పల్లపు రమేష్, బూడిద వెంకటరెడ్డి, నిట్టు జగదీష్, వీరయ్య, జలంధర్, శంకరయ్య గౌడ్, సతీష్, శ్రీశైలం, ఎల్లయ్య, శంకర్ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెట్ల దారిన-మొక్కుల దేవుని చెంతకు!



శ్రీనివాసగిరిపై భక్తి పారవశ్యం,

భక్తులతో కలిసి నడిచిన మంత్రి పొంగులేటి

అధికార ఆడంబరాలు పక్కన పెట్టి,

సామాన్యుడిలా కాలినడకన గిరిశిఖరానికి.

భార్య మాధురితో కలిసి

స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం. గోవింద

నామస్మరణతో మార్మోగిన పాల్వంచ

శ్రీనివాసగిరిని ప్రకృతి పర్యాటక

కేంద్రంగా అభివృద్ధి చేస్తాం : మంత్రి హామీ





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తిరుకళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. కొండపై వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సతీమణి మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

సామాన్య భక్తుడిలా..

ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక. . సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ, తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు.

లోక కల్యాణం కోసం 'సిరి' కల్యాణం.

ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి.

దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ.. "ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప 'ఎకో టూరిజం' (ప్రకృతి పర్యాటక) కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభం



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ 7 వ వార్డు మల్లారెడ్డి గూడ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా చాలా కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, గౌరవం మరియు ఆనందానికి ప్రతీక. ఆ కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం యొక్క ప్రధాన లక్ష్యం. మా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోంది. చేవెళ్ల నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా మేము కృషి చేస్తున్నాం. ఈ ఇండ్లను పొందిన కుటుంబాలు సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను. ఇంకా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందేలా నేను ఎల్లప్పుడూ మీతో ఉంటాను. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలకు ధన్యవాదలు తెలిపారు

# మట్టి రోడ్డును వేయించిన 1వ వార్డు కౌన్సిలర్ దూత మల్లేష్



**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధి 1వ వార్డు కౌన్సిలర్ దూత మల్లేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సొంత నిధులు దాదాపు రూ.4 లక్షలు ఖర్చు చేసి మొండివాగు నుండి ఊరెళ్ళ వెళ్లేందుకు మట్టి రోడ్డును వేయించారు. ఆదివారం రోడ్డుపై మట్టిని పోయించి చదును చేయించారు. దీంతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అయ్యాయి. వార్డు ప్రజలు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ రఫీక్, నహీం, ఖదీర్, ఆఫ్జల్, దూత శ్రీశైలం, దాదే సాబ్, జహంగీర్, నవాజ్, తజముల్, శేఖర్, ఎజాస్, ఖలీల్, యూసుఫ్అలీ, నసీం పాషా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిశీలించిన టీఎన్ శ్రీనివాస్



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రజల విజ్ఞప్తి మేరకు రసూల్‌పురా వార్డు--2లోని అర్జున్ నగర్, సీబీఎన్ నగర్ ప్రాంతాలను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ కవర్లు పాడై రోడ్లపై మురుగు నీరు ప్రవహించడం, సీసీ రోడ్లు దెబ్బతినడం, తాగునీరు సక్రమంగా అందకపోవడం వంటి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కార చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటానని టీఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, నర్సింహ, పొన్నాల బాబు, నారాయణ, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ చౌరస్తాలో ఘనంగా ఇఫ్తార్ విందు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ మన్సూర్ ఆధ్వర్యంలో అల్లాపూర్ చౌరస్తాలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోదరభావం, ఐక్యతను పెంపొందించే పండుగగా రంజాన్ ప్రత్యేకతను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదానాలకంటె-అన్నదానం గొప్పది



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణం తేదీ ఆదివారం రోజున బెల్లంపల్లి కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలోలి అన్నదాన కార్యక్రమము విజయవంతగా నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 372వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈరోజు పేరు కీ శే దంగేటి నాగ దుర్గ ప్రసాద్ జ్ఞాపకార్థంగా వారి మందమర్రి మిత్రలు ముదుపు సాంది చారి అర్ష ప్రవీణ్, రెడ్డి రాజుల సాయి, కంది ప్రదీప్, బొజనపెల్లి రంజిత్, అకుల వాసు నాయుడు, తొట సురేందర్, దుమ్మని రాకేష్, చింతకింది కిట్టు, కాంపెల్లి శివకుమార్సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 372వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో దాతలు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నేవరం తిరుమల చారి, కెశబోయిన రఘు, వీణ ఖధీర్,యం డి యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,పాల్గొన్నారు.

# జిల్లా కోఆర్డినేటర్‌గా దేవసాని ఆనంద్




**విజేత బెల్లంపల్లి :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) సోషల్ మీడియా విభాగంలో మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్‌గా దేవసాని ఆనంద్‌ను నియమించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ వినయ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, అసెంబ్లీ, మండల కోఆర్డినేటర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని దేవసాని ఆనంద్ పేర్కొన్నారు..

# సైనిక్ పాఠశాలలో అగ్ని భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం రుక్మాపూర్ లో గల సైనిక పాఠశాలలో 'ప్రజా పాలన' 'ప్రగతి ప్రణాళిక-99' కార్యక్రమాలలో భాగంగా10వ రోజు అగ్నిమాపక కేంద్రం అధికారులతో అగ్ని భద్రతపై అవగాహన కార్యక్రమం ప్రదర్శనలు నిర్వహించారు. అగ్ని ప్రమాద బాధితులను ఎలా రక్షించాలి, మంటల నుండి ఎలా తప్పించుకోవాలి అనే అంశాలు ఇందులో వివరించబడ్డాయి. 99 రోజుల 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆదివారం సైనిక పాఠశాల విద్యార్థుల కోసం అవగాహన సదస్సును నిర్వహించారు. అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తులను ఎలా రక్షించాలి, మంటలను ఎలా ఆర్పాలి, నీటిలో మునిగిపోతున్న వారిని ఎలా కాపాడాలి వంటి అత్యంత కీలకమైన అంశాలపై వారు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఈ ప్రదర్శనలను, వివరణలను ఎంతో ఆసక్తిగా వీక్షించారు, ఆలకించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది---ముఖ్యంగా ఎం కిషన్ (లీడింగ్ ఫైర్‌మెన్), కే శ్రవణ్ (ఫైర్ ఫైటర్ టెక్నికల్), ఇ నాగరాజు (ఫైర్ ఫైటర్), టి సందీప్ (ఫైర్ ఫైటర్), మరియు ఎన్ .నరేందర్ (ఫైర్ ఫైటర్)---తో పాటు పాఠశాల సిబ్బంది, ఆర్మీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జనం కోసమే జనసేన

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా :** జనం మేలు కోసమే జనసేన పుట్టిందని శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం, ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో జనసేన అధ్యక్షు లు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోజు జనసేన పార్టీని ఏర్పాటు చేశారన్నారు. 2024లో నాటి అరాచక రాజకీయ పరిస్థితుల్లో, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలనే లక్ష్యంతో జనసేన,టిడిపి బిజెపి పార్టీలను కలిపి కూటమిని ఏర్పాటు చేశాయని చెప్పారు. అవకాశం ఉన్నప్పటికీ, సీట్ల కంటే ప్రజా శ్రేయస్సు ముఖ్యమని భావించి 21 సీట్లు తీసుకొని, పోటీ చేసిన అన్నిచోట్ల గెలిచి జనసేన శక్తిని నిరూపించారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన గ్రామాల్లో నిర్వహించి,ఆయన స్వయంగా పాల్గొని ఆదర్శంగా నిలిచారనిప్రశంసించారు. జన సైనికుడిగా గర్వపడే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే విధంగా, పవన్ ఆశయాలను సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. కూటమిలో అన్ని పార్టీలతోనూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. కొందరు వ్యక్తిగత భేషజంతో వ్యవహరించినప్పటికీ తాను పట్టించుకోనని,అందరి క్షేమం కోసం పనిచేస్తానని చెప్పారు. అల్లంపురం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పైడిశ్రీను ప్రమాదంలో మరణించగా అతని కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆయన సొంత నిధులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల బాబి, చెరుకూరి సోమశేఖర్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, కట్టు బోయిన ప్రసాద్, రాయపరెడ్డి మారుతి, దొరబంధం సురేష్, బురడశ్రీను, సుంకర ఏసు, పాలూరి గోపాల్, పసల శ్రీకృష్ణ, దాసరి శీను, కొంపెల్ల పుష్ప,దింతకుర్తి లీలావతి, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు

# శుభాకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** గత నెల 19వ తారీఖు ప్రారంభమైన శుభ ముహూర్తాలకార్యక్రమాలకు ఆహ్వానం మేరకు రాజకీయ నాయకులుతమవ్యక్తిగత పనులున్నప్పటికి తప్పనిసరిగా పాల్గొనవలసిన అవసరం వచ్చింది.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మంజల రామారావు -సుభద్ర లకూతురు చి ల సౌ మంజు -చి.జమాల్ ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఆ పెల్లి వేడుక లో మరియు మామిళ్ళ చిన్న నరసయ్య మనవడు, మామిళ్ల మురళి -శ్రీ కావ్య ల కుమారుడు చి. సిద్దార్థ్ కు పుట్టువెంట్రుకలు తీసిన సందర్భంగా జరిగిన శుభకార్యంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కలకాలం నిండు నూరేళ్ల అన్యోన్య దాంపత్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మేకల మల్లిఖా ర్జున్ రావు, జంగా వెంకటరెడ్డి దంపతులు,చల్ల మల్లయ్య డేరంగుల తిరపయ్య దేరంగుల రామారావు శీలం పుల్లయ్య , జక్కంపూడి వెంకటేశ్వర్లు పాడిబండ ప్రసాదు బాదావత్ నాగరాజు, బండి నాగేశ్వరరావు, మంజుల వెంకన్న మంజుల నరసమ్మ, మంజుల భాస్కరరావు, తురక బిక్షం నరసింగుల పుల్లయ్య, రాయల నాగ శంకర్, వెంకన్న, సతీష్,రాయల ఉపేందర్, గొడుగు రమేష్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**విజేత,, పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని గ్రామపంచాయతీల ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రాళ్లవాగు వద్ద నిర్వహించిన సమావేశంలో ఎటువంటి ఎన్నికలు లేకుండా ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులుగా జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్‌ను, ఉపాధ్యక్షులుగా తొగ్గూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉప్పాకకు చెందిన కోడం రామ్మోహన్‌ను ఎంపిక చేశారు. ట్రెజరర్లుగా భూపాలపట్నం ఉపసర్పంచ్ నిట్టా శిరీష, సీతంపేట ఉపసర్పంచ్ ఆరె స్రవంతి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా బయ్యారం ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, బోటిగూడెం ఉపసర్పంచ్ కొమరం ధనలక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు దాట్ల రాజేష్ మాట్లాడుతూ మండలంలోని ఉపసర్పంచులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండలంలో ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉపసర్పంచుల సంఘం తరపున సహాయ సహకారాలు అందించడం సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచులు ఆకుల సందీప్, రావిల్లా నర్సమ్మ, ఎడ్ల సారమ్మ, జిమ్మిడి వెంకటేశ్వర్లు, బోడ తిరుపతి, బొంపెల్లి కిషోర్, కాల్లా చంటి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మండల నాయకులు పేరం వెంకటేశ్వర్లు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి



**విజేత,ములకలపల్లి :** ములకలపల్లి:మండల పరిధిలో మూకమామిడి గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.ప్రజా పరిశుభ్రత మరియు పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని,గ్రామ పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు.పంచాయతీ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యాలయం లో ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు నిర్వహిస్తామని,పారిశుద్ధ్య కార్మికులకు ప్రధానమంత్రి సురక్షత బీమా యోజన మరియు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి ప్రీమియం పథకాలలో నమోదు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,కోర్సా నాగేశ్వరరావు,భూక్య దేవ్ సింగ్ మరియు ముత్యం భిక్షం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు







## ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ: ఎమ్మెల్సీ తాత మధు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేస్తా

## గౌండ్ల కృష్ణ గౌడ్ భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

**విజేత చేవెళ్ల :** పార్టీ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలతో కలిసి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని గౌండ్ల కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు గౌండ్ల కృష్ణ గౌడ్‌ను భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించారు. పార్టీకి ఆయన ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గతంలో బీజేపీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడిగా, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేసి కార్యకర్తలతో సమన్వయం సాధిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ నిర్ణయంపై స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణ గౌడ్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన కృష్ణ గౌడ్, ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు, జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, కంజర్ల ప్రకాశ్‌తో పాటు సహకరించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. పారదర్శకతతో పార్టీ కార్యక్రమాలను విస్తరించి గ్రామ స్థాయి నుంచి బలమైన నిర్మాణం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల సహకారంతో, ప్రజల ఆశీస్సులతో జిల్లాలో బీజేపీ మరింత బలపడేలా నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామానికి రహదారి ఏర్పాటు చేస్తాం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు ఇస్తా


## సీసీ, బీటీ రోడ్ల శంకుస్థాపన -- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం





**విజేత, పినపాక :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన పినపాక మండలంలో పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు.ఉదయం 9 గంటలకు పలు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి కీలకమైన రహదారుల పనులను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జానంపేట నుంచి భూపతిరావుపేట వరకు రహదారి, జానంపేట నుంచి అమరారం వరకు రోడ్, వెంకటేశ్వరపురం నుంచి మల్లారం వరకు రహదారి, మల్లారం నుంచి చినరాజుపేట వరకు రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, గ్రామస్తులకు ఈ రహదారులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం జానంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పలువురు యువతులకు కల్యాణ లక్ష్మి ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని లబ్ధిదారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జానంపేట సర్పంచ్ పూనం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ రాజేష్, జానంపేట సెక్రటరీ కాజా హుస్సేన్, వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, సర్పంచులు, జానంపేట కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, హరీష్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి



యువ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

యువ న్యాయవాది నక్క ప్రమోద్

**విజేత : కరీంనగర్ :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విద్య ప్రధాన ఆధారం నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటేనే సమాజం ముందుకు సాగుతుందని న్యాయవాది నక్క ప్రమోద్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో నిర్వహించిన ప్రచారంలో విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిందని అదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా భారత్ జోడో యాత్ర సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఇదే సమయంలో యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చిందని బీజేవైఎం నాయకులు నక్క ప్రమోద్ గుర్తు చేశారు.5 సంవత్సరాల లోపు ప్రాక్టీసింగ్ జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల రూ.5,000 గౌరవ భృతి ఇవ్వడం,యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్స్టిట్యూట్ ద్వారా శిక్షణ అందించడం, బార్ కౌన్సిల్కు ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులు కేటాయించడం వంటి హామీలు ఇచ్చారని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 2500 నుండి 3500 వరకు నూతనంగా అడ్వొకేట్లు తెలంగాణలో ఎన్రోల్ అవుతున్న నేపథ్యంలో, యువ న్యాయవాదుల సంఖ్య నిరంతరం పెరుగుతుందని, అయితే ఈ హామీలు ఇప్పటివరకు అమలులో కనిపించడం లేదని. యువ న్యాయవాదులు తమ వృత్తి ప్రారంభ దశలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఈ హామీలను అమలు చేయాలీ అలాగే రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.పాఠశాల భవనాలు,ఉపాధ్యాయుల ఖాళీలు,ఆధునిక విద్యా సదుపాయాలు మెరుగుపడాలంటే విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించడం అత్యవసరం అని అన్నారు. అందువల్ల రాబోయే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. అర్బన్ నక్సలైట్ల అని చెప్పుకునే వారి చేత తయారు చేసిన విద్యా కమిషన్ నివేదికలో అనేక తప్పుగా తడకలాగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి నివేదికలు విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా సమాజంలో గందరగోళాన్ని సృష్టించే ప్రమాదం ఉంది కాబట్టి అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందిన విద్యా కమిషన్ నివేదికను ప్రభుత్వం వెంటనే బహిష్కరించి, దేశ అభివృద్ధికి దోహదపడే జాతీయ విద్యా విధానం ను తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని న్యాయవాది, బీజేవైఎం నాయకులు నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు



# వివాహ వేడుకలో పాల్గొన్న బస్వారాజుపల్లి సర్పంచ్

**విజేత ,గణపురం :** గణపురం మండలం బస్వారాజుపల్లి గ్రామానికి చెందిన సైండ్ల రవి సుజాత దంపతుల కుమార్తె శ్రావ్య(కావ్య)- కార్తీక్ దంపతులను బస్వారాజుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్ ఆదివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్, మాజీ సర్పంచ్ గండు శ్రీలత రమేష్ ,మాజీ ఎంపిటిసి జంగిలి భవిత సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్ల మల్లయ్య 108 జిల్లా అధ్యక్షులు సింగం రాజేందర్ ,సైండ్ల తిరుపతి, సింగం సంపత్ ,గాజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివునిపాలెంలో అగ్నిప్రమాదం





## గ్యాస్ సిలిండర్ లీక్‌తో కిరాణా దుకాణం, హోటల్ సామాగ్రి దగ్ధం -- సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం

**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామంలోని రైతు వేదిక సమీపంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జక్కంపూడి వెంకటలక్ష్మి భర్త సత్యనారాయణకు చెందిన కిరాణా దుకాణం మరియు చిన్న హోటల్‌లో ఈ ప్రమాదం సంభవించింది. హోటల్‌లో ఉపయోగిస్తున్న గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో దుకాణంలో ఉన్న కిరాణా సరుకులు, హోటల్‌కు సంబంధించిన వంట పాత్రలు, గ్యాస్ స్టవ్‌లు, ఇతర సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెంటనే అక్కడికి చేరుకుని నీరు పోసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. స్థానికుల అప్రమత్తతతో మంటలు మరింత వ్యాపించకుండా నియంత్రించగలిగారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు జరగకపోవడం గ్రామస్తులకు ఊరట కలిగించింది. అయితే దుకాణం మరియు హోటల్‌కు సంబంధించిన వస్తువులు పూర్తిగా దగ్ధమవడంతో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు అంచనా వేస్తున్నారు. జక్కంపూడి వెంకటలక్ష్మి తన కుటుంబ జీవనోపాధిగా ఈ కిరాణా దుకాణం మరియు చిన్న హోటల్ నిర్వహిస్తున్నారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఉండగా, వారిని చదివిస్తూ ఈ వ్యాపారంతోనే కుటుంబాన్ని పోషిస్తున్నారు. అకస్మాత్తుగా జరిగిన ఈ అగ్నిప్రమాదంతో వారి జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది. దుకాణం మరియు హోటల్‌లో ఉన్న సరుకులు పూర్తిగా కాలిపోవడంతో ఇప్పుడు జీవనం ఎలా కొనసాగించాలనే ఆందోళనలో కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ ఘటనతో బాధితురాలు కన్నీరు మున్నీరు అవుతూ ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వం మరియు దాతలు సహాయం చేసి తమకు మళ్లీ జీవనోపాధి కల్పించాలని గ్రామస్తులు కూడా కోరుతున్నారు.

# ఉమ్మడి జిల్లా కబ్బడి పోటీలు




**విజేత :ఏదుల, గోపాల్ పేట :** ఏదుల మండలం అనంతపురం గ్రామం లో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతున్నది ఈ యొక్క కబడ్డీ పోటీలో మొదటి విజేతకు నగదు బహుమతి 20,000 వేల రూపాయలు::లి

ద్వితీయ బహుమతి 15000వేల రూపాయలు :::

మూడవ బహుమతి 10,000/-వేల రూపాయలు

నాల్గవ బహుమతి 5,000/-వేల రూపాయలు

టీములు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ:17/3/2026... సాయంత్రం ఐదు గంటల లోపు చేయించుకోవాలి తర్వాత నమోదు చేసుకోము.

తేది 17/3/2026 అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు డ్రా తీసి తమ ప్రత్యర్థి జట్లను తెలియజేస్తాము. ముఖ్య గమనిక ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు తెలియజేయునది ఏమనగా మీరు మీ ఊరి కబడ్డీ క్రీడాకారులను మాత్రమే టీం గా ఉండాలి కచ్చితంగా అడ్రస్ ప్రూఫ్ గా ఆధార్ కార్డు చూపించాలి ఇట్టి నిబంధనను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోగలరని తెలియజేస్తున్నాము ఆట స్థలముఅనంతపురం గ్రామం బస్టాండ్ "(వాటర్ ట్యాంక్) ప్రక్కన ప్లే గ్రౌండ్ ఉంటుంది అక్కడే కబడ్డీ ఆటలు నిర్వహిస్తాము. నమోదు చేసుకున్న టీమ్ కు ఎంట్రీ ఫీజు 1000/- రూపాయలు చెల్లించుకోవాలి ఆటలు ప్రారంభ తేదీ:18/3/2026, రోజున ఉదయం 8:00 గంటలకు మొదటి కబడ్డీ ఆట ప్రారంభం అవుతుంది ఫైనల్ మ్యాచ్ ఉగాది పండుగ 19/03/2026రోజున ఉంటుంది

ఫీజు చెల్లించే టీములు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

1) గంగాధర్ 9581438313

2) గోపాల్ 9505073123

3) మల్లేష్ 9705490402

ఈ యొక్క నెంబర్లను సంప్రదించగలరు.

గమనికనియమ నిబంధనలు

1) ప్రతి కబడ్డీ టీం సమయస్ఫూర్తిని పాటించాలి.. సమయానికి రాని టీమును క్రాస్ చేయబడును...

2)ఆటలో తుది నిర్ణయం కబడ్డీ అంపైర్దే....

3)క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన టీమును మేనేజ్మెంట్ జోక్యం చేసుకొని టోర్నమెంట్ నుండి తొలగిస్తుంది...

4)ప్రతి టీము క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి సోదరా భావంతో కబడ్డీ ఆటను కొనసాగించాలి...

5)మీకు ఏమైనా సందేహాలు ఉంటే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరు.

# ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం సమర్పించిన సంపత్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షులు సంపత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నకిష్టాపూర్ గ్రామం క్రాస్ రోడ్డు వద్ద బస్టాండ్ నిర్మాణం గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేసి శంకుస్థాపన కార్యక్రమానికి వస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిన్న కిస్టాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు తన్నీరు యాదగిరి, రేడ్డమైన పరుశు రాం, సీనియర్ నాయకులు రెడ్డమైన శ్రీనివాస్, సదనంద్ గౌడ్, మలిపెద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన సంఘ సేవకులు!

## తాజా మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త.!!



**విజేత, శివంపేట :** శివ్వంపేట మండలంలోని పోతులబొగూడ గ్రామంలో కుమ్మరి సాయి కుమార్ ప్రమాదవశాస్తూ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి,10000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన కూల్చెల్మే పోచయ్య మృతి చెందారు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి,5000 రూపాయల ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, పత్రాల పెంటగౌడ్,పత్రాల ప్రశాంత్ గౌడ్, కుశం,పందుల వెంకటేష్, గద్దె బాబు,చాకలి రవి,పత్రాల స్వామి,మెట్టు బాబు,రాకేష్, చాపల రాజు,వినయ్, ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం



**విజేత : చిగురుమామిడి :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఊరు పరిశుభ్రంగా ఆరోగ్యంగా ప్రజలు ఉంటారని దాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు వైద్య పరీక్షలు చేపించడం జరిగిందన్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పూదరి పర్శరాములు,వార్డ్ సభ్యులు పచిమట్ల శ్రీనివాస్, జగన్, వేల్పుల శ్రీకాంత్, బోయిని రేణుక, పూదరి రేణుక, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# లక్ష మల్లెపూలతో ఉప్పలమ్మ తల్లికి పూలాభిషేకం





**విజేత, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి లక్ష మల్లెపూలతో ఘనంగా పూలాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం మహిళలు కలిసి విష్ణు లలిత సహస్రనామాలను పారాయణం చేశారు.తదనంతరం అమ్మవారికి సమర్పించిన పూలు, పండ్లు మరియు నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. మహిళలు అధిక సంఖ్యలో బోనం ఎత్తుకుని వచ్చి ఉప్పలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ అయ్యగారు పవన్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో నిర్వహించారు.

# డాక్టరేట్ అందుకున్న కొమరం లక్ష్మణరావుకు సన్మానం



**విజేత,, పినపాక :** ఆదివాసి నాయకుడు, మణుగూరు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వం మరియు నీతి ఆయోగ్ అనుబంధంగా ఆయనకు ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కొమరం లక్ష్మణరావు దంపతులను అభినందించి శాలువాతో సన్మానించారు. ఆయన సమాజానికి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని లక్ష్మణరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన పోలికేపహాడ్ సర్పంచ్

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోలికేపహాడ్ ఇండిపెండెంట్ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు

## కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**విజేత ప్రతినిధి :ఏదుల, గోపాల్ పేట :** గోపాల్పేట మండలం పోలికేపహాడ్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ బగారయ్య , ఉప సర్పంచ్ జపన్న , వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తుడి మేఘారెడ్డి గారు పోలికేపహాడ్ గ్రామ వద్ద ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పోలికేపహాడ్ సర్పంచ్ మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారయ్య ఉపసర్పంచ్ జంపన్నతో పాటు గోపాల్ పేట మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ను శాలువాలతో ఘనంగా సన్మానించిన సర్పంచ్ వగ్గేల రాధ



**విజేత,ములకలపల్లి :** గ్రామ పంచాయతీ కార్మికుల ను కమాలపురం సర్పంచ్ వగ్గేల రాధ శాలువాలతో ఘనంగా ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల పరిధిలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో సర్పంచ్ వగ్గేల రాధ పాల్గొని గ్రామ పంచాయతీ కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వగ్గేల రాధ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమ ను గుర్తించి కార్మికులను సన్మాన, అభినందన కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనీయమన్నారు. గ్రామాల్లో పెరుకుపోయిన మురికి కుప్పలను తొలగించడం లో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమ ఉందని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల రక్షణ కోసం అందించిన యూనిఫాం, సబ్బులు, కొబ్బరి నూనె, షాపులు,ఇతర శానిటేషన్ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ దోమల అరుణ్ కుమార్, వార్డు సభ్యులు గుజ్జుల చిన్న పపాయ్య, సరోజిని,నకిరేకంటి నాగేశ్వరరావు, వెంకటమ్మ, ఇంద్ర, రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్మికులు వగ్గేల ధారయ,కుంజా శ్రీను,సిద్దుల వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు కరపటి పార్వతి,కుంజా సంధ్య,మిడియం రాణి, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి నాగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త!!



**విజేత శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలో కుమ్మరి నాగరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు,తాజా. మాజీ.జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి ఆర్థిక సహాయం 10.000.రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగోల ఆంజనేయులు,పార్టీ ప్రసిడెంట్ తాటికొండ రాజశేఖర్ గౌడ్. తాటికొండ రాజశేఖర్ గౌడ్,వార్డు సభ్యులు. పార్టీ కార్యకర్తలు. యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

## డాక్టర్,నిర్మలా అగర్వాల్



**విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని సాయిపూర్ రోడ్డు యాదిరెడ్డి చౌక్, ఆదిత్య హాస్పటల్ యుందు ఈనెల 17వ తేదీ మంగళవారం ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని. పట్టణంలోని (ఆదిత్య హాస్పిటల్ మేనేజ్మెంట్ )సహకారంతో హైదరాబాద్ జూహీ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్,నిర్మలా అగర్వాల్ హాజరై వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఐవీఎఫ్/ఐసీఎస్ఐ/ఐయూఐ, ఎగ్ ఫ్రీజింగ్, లాపరోస్కోపి, స్టెమ్ సెల్ థెరపీ, పీఆర్పీ(ప్లేట్లెట్- రిచ్ ప్లాస్మా), పురుషులలోని వంధ్యత్వం, అధిక ప్రమాద గర్భధారణ సంరక్షణలో వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ ఈ అవకాశాన్ని సంతానం లేని దంపతులు సద్వినియోగం చేసుకొని సంతానము కలిగించుకొని చక్కటి జీవితాన్ని పొందాలని తెలిపారు

# జల్సాల కోసం ఆటో చోరీ



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యానికి బానిసై దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఈ నెల 13న జిన్నా నర్సింలు అనే వ్యక్తి తన ఆటో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని నగరంలోని 5వ?పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దొంగతనం చేసిన వ్యక్తిని గుర్తించారు. ఈ క్రమంలో షేక్ నయిమ్ అనే వ్యక్తి మద్యానికి అలవాటు పడి ఎటువంటి పని చేయకుండా చిల్లర దొంగతనాలకు అలవాటు పడి జీవితం కొనసాగిస్తూ ఉండేవాడని తెలిపారు. తాగడానికి డబ్బులు లేకపోవడంతో నిజామాబాద్ ఆర్.ఆర్ చౌరస్తా వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద పార్క్ చేసిన ఆటోని దొంగతనం చేసి నాందేడ్ లో విక్రయించడానికి వెళు ్తుండగా పక్కా సమాచారంతో పోలీసులు అర్సపల్లి బైపాస్ వద్ద నయిమ్ ని ఆటో తో సహా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. నేరం చేసిన నయిమ్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. కేసు చేదించిన ఎస్ ఐ శ్రీనివాస్,ఐడి పార్టీ సిబ్బంది,5వ టౌన్ పోలీసు సిబ్బందిని సిఐ అభినందించారు.

# అమ్మానగర్ అభివృద్ధికి కృషి చేస్తా

## నగర మేయర్ ఉమారాణి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అమ్మానగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అమ్మ నగర్ అభివృద్ధి కోసం కృషి చేస్తా అని నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. ఆదివారం అమ్మ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మా నగర్ ఆఫీస్ లో నూతన మేయర్ ఉమారాణి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం నూతన కార్పొరేటర్ ప్రమోద్, పులగం వైష్ణవి సుధా, బొబ్బిలి సువర్ణ వేణు గోపాల్, పంచ రెడ్డి లలిత చరణ్, న్యాలం మధు లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ నగర్ హౌస్ హోల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యెండల కిషన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, అధ్యక్షులు రెంజర్ల నరేష్, ఉపాధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, కోశాధికారి మహేందర్, ఎర్రన్న, శంకర్, మధుసూదన్, ప్రవీణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ పుణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన!

## పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ పుష్పలత పుణ్య దంపతులకు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పూల బొకేతో శుభాకాంక్షలు తెలుపుతూ శాలువలతో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులుఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు మాట్లాడుతూ శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా చిన్ననాటి ఆప్త మిత్రుడు, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పదవి కాలంలో శివంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. ఆ భగవంతుని దయవల్ల ఈ పుణ్య దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## పోచారం తండా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభశీ

**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కోల సీతా బాయి వార్డ్ మెంబర్స్ మరియు పలువురు గ్రామస్థులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు పోచారం తండా అభివృద్ధి కోసం రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు గ్రామంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు అలాగే గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, తండాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు

# మోండా డివిజన్ లో కంటోన్మెంట్ వాణి కార్యక్రమం...

## ఎమ్మెల్యే శ్రీగణేష్ తో సహా

## అన్ని శాఖల అధికారుల హాజరు..



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గ పరి ధిలోని మారేడ్ పల్లి షెనాయ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లోని రెవెన్యూ, గృహ నిర్మాణ, జలమండలి ఇంజనీరింగ్, హెల్త్ అండ్ శానిటేషన్, హార్టీ కల్చర్,ఎలక్ట్రిసిటీ,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్, సివిల్ సప్లయ్ అధికారులతో పాటు అన్ని విభాగాల ప్రభుత్వ సిబ్బంది పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలు అందుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి అక్కడికి వచ్చిన మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి ప్రజల సమస్యలను వినతి పత్రాల ద్వారా అందుకున్నా మని, వచ్చిన వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు వాటి పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. ప్రభుత్వం 99 రోజులలో అన్ని డివిజన్లలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజల మౌలిక అవసరాలపై అందించినవినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తారని, ప్రజలు కూడా అధికా రులకు సహకరించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు.

# శ్రీ తార రెస్టారెంట్ ప్రారంభోత్సవం

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ తార రెస్టారెంట్ ను. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ యజమానులు నవీన్ కుమార్ -- దీప్తి కుమార్ దంపతులు ఆశీర్వదించారు. ప్రజలకు రుచికరమైన,శుభ్రమైన నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో ఇలాంటి కొత్త వ్యాపారాలు ప్రారంభం కావడం అభినందనీయం అని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ,మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు,స్నేహితులు పాల్గొనినవీన్ కుమార్ -- దీప్తి కుమార్‌లిలి దంపతులను అభినందించారు. రెస్టారెంట్‌కు వచ్చిన అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

# బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

## కెఎల్ఆర్ సహకారం తో బాచుపల్లి గ్రామానికి పది లక్షల గ్రామ అభివృద్ధి పనులు

## బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు,బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్ సహకారంతో గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పరిధిలో పది లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజ్ పనులు మొదలుపెట్టడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. బాచుపల్లి గ్రామానికి అండర్ డ్రైనేజ్ అభివృద్ధి పనుల కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కే ఎల్ ఆర్ సహకారంతో అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని అందుకుగాను కె ఎల్ ఆర్ కు బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్,వార్డ్ మెంబర్లు ఎర్ర ప్రమీలు, అనిత, ఏ రాజు, డి నరసింహ, సిహెచ్ కృష్ణ,ఏ మానస, ఏం శాంతమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు ఎం శ్రీశైలం ఏ శ్రీనివాస్ కే శ్రీశైలం కే జంగయ్య ఎం కృష్ణయ్య, టీ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# వారంలో రోజుల్లో 230 డ్రంకన్ డ్రైవ్ కేసులు

## 21,60,000 జరిమానా విధించిన కోర్టులు

## పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడి




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా గడిచిన వారంలో రోజుల్లో 230 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 9 నుండి 14వ తేదీ వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 230 కేసుల నమోదు చేశారు వీరిని సంబంధిత కోర్టులలో హాజరుపరచగా రూ.21,60,000 జరిమానా విధించడం జరిగిందని సీపీ తెలిపారు. వీరిలో 14 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రాలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోగలరన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోటి లక్ష్మీకాంతరావు



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న గృహ నిర్మాణ పథకాలు వారికి స్థిర నివాసాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు అనంతరం జక్కాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనాలు ముఖ్యమైన కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొంటూ, గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ మరియు కార్యకర్తలు అధికారులు వడ్డేపల్లి ప్రజాపండరి పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్ మెంగారం శ్రీనివాస్ సర్పంచ్ అంజయ్య నరేష్ దుర్గేష్ యాదవ్ సాయికిరణ్

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్..



**విజేత, దేవరుప్పుల :** ధర్మపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన ఐలమ్మ - గంగయ్య యాదవ్ కుమార్తె కళ్యాణి - గోపికృష్ణ ల వివాహం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఏం ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి వెంట వార్డు సభ్యులు గౌడిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. చింత ఐలయ్య, కన్నెబోయిన రవి, బొబ్బలి సమ్మయ్య,రుద్రోజు చారి, మాసంపల్లి మహేందర్, సుడిగేల అంజయ్య, మూఢ శంకర్, నిమ్మ, బూడిద వెంకన్న,కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు. సుడిగేల నరేష్, కారుపోతుల యాకస్వామి, ఆకుల సంతోష్, పత్తేపురపు శేఖర్, తోటకూరి మహేష్, కారుపోతుల సురేష్, లోడంగి రాజు, బొబ్బలి గణేష్,తదితరులు పాల్గొన్నారు

# కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే మాటకు ' డ్రైవర్ ఇట్లూరి మహేష్ ' సాక్ష్యం

## తెలంగాణ ఆర్టీసీ మణుగూరు డిపో ఇట్లూరి మహేష్ కు తిరుపతి పట్టణ వేదికగా సేవరత్న నేషనల్ అవార్డు.




**విజేత,, పినపాక :** నిజాయితీ...పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని నిరూపించి.. ఎందరికో ఆదర్శంగా నిలిచారు మన అశ్వాపురం మండలశీ గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇట్లూరి మహేష్

**ఆయన విధి నిర్వహణలో నిజాయితీకి ప్రాణం పోశారు..**

దొరికిన సొమ్మును రెండో కంటికి తెలియకుండా దోచేస్తున్న ఈ రోజుల్లో జీవిత ప్రయాణంలో తను పడ్డ కష్టాలను. ఇతరుల కష్టాలగా పోల్చుకుని పరుల సొమ్మును తిరిగి ఇచ్చే సేవను నేర్చుకున్నాడు మహేష్. ఆ సేవనే ఇప్పుడు డ్రైవర్ మహేష్ ను ఉత్తమ సేవారత్న నేషనల్ అవార్డు వైపు నడిపించింది. తెలంగాణ ఆర్టీసీ అధికారుల మన్ననల అభిమానాన్ని సొంతం చేసుకొని తన మన అనే బేధం చూపకుండా తనదైన శైలిలో విధి నిర్వహణలో అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది శభాష్ అనిపించుకొని ఆదివారం సేవరత్న నేషనల్ అవార్డు అందుకున్న డ్రైవర్ ఇట్లూరి మహేష్ కు అభినందనలు వర్షం కురిపిస్తున్నారు అశ్వాపురం మండల ప్రజలు..


# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా వెంకటగిరిలి



**విజేత, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలో గల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని పద్మశాలి సంఘ సభ్యులందరూ ఆదివారం మార్కండేయ మందిరంలో అధ్యక్షుడిగా అందే వెంకటగిరిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భూస రత్నాకర్, సెక్రటరీ గా మ్యాక నాగేష్,కోశాధికారిగా కుందారం శ్రీనివాస్ లను ఎన్నికైనట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు కుల సభ్యులందరూ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 4 పంథాల కులసభ్యులు,పాల్గొన్నారు.

# వేతనం ఇవ్వక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ ఉద్యోగి



**విజేత, సత్తుపల్లి :** పెనుబల్లి మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ లింగగూడెం కాంప్లెక్స్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగికి గత కొన్ని నెలలుగా వేతనం అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బాధిత కాంట్రాక్ట్ ఉద్యోగి శీలం గోపాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం జూన్ 2025 నుంచి ఇప్పటివరకు తనకు రావాల్సిన వేతనం చెల్లించలేదని తెలిపారు. దీంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, రోజువారీ ఖర్చులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని చెప్పారు. వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన రాలేదని ఆయన పేర్కొన్నారు. కుటుంబ పరిస్థితులు దృష్ట్యా వెంటనే బకాయి వేతనాలను విడుదల చేయాలని కోరుతున్నారు. ఇటీవల పెరుగుతున్న జీవన వ్యయాలు కారణంగా వేతనం లేకపోవడం మరింత భారంగా మారిందని శీలం గోపాలకృష్ణ తెలిపారు. పిల్లల విద్య, కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు వంటి అంశాలు నిర్వహించడం కష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో తన సమస్యను పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇలాంటి సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ఉద్యోగికి రావాల్సిన వేతన బకాయిలను విడుదల చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యా సంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చిన ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి

ఎంఈఓ విద్య పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్ల ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారం గా వ్యవహరిస్తున్నారు.

10 క్లాస్ పర్మిషన్ లేకుండానే అడ్మిషన్ చేసుకున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి. స్కూల్ ని రద్దు చేయాలి.

పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్.




**విజేత చేవెళ్ల :** శంకర్ పల్లి మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యా సంస్థలు అయినా శ్రీ చైతన్య టెక్నో పాఠశాల, మాస్టర్ మైండ్ స్కూల్, రావుస్ స్కూల్, ఎస్ ఎస్ ఎక్సలెంట్ స్కూల్, ఎందులో కూడా ఫైర్ సేఫ్టీ లేదు, సరైన వెంటిలేషన్ లేదు, పర్మిట్ లేని బస్సులను నడుపుతున్నారాని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాల హై టెన్షన్ వైర్ల కింద ఉండడంతో దాదాపు 12 సంవత్సరాల తర్వాత పిల్లలకి రేడియేషన్ ప్రభావం పడే అవకాశం ఉంది. దీనివలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుంది ఇవన్నీ ఒక ఎత్తు అయితే 10 వ తరగతి పర్మిషన్ లేదు. అయినా అడ్మిషన్స్ తీసుకొని ఇన్ని రోజులు క్లాసులు చెప్పి పరీక్షలు మాత్రం చేవెళ్ల మండల కేంద్రంలోని సెంటర్స్ లలో రాయిస్తున్నారు. ఇలా విద్యార్థులు శంకరిపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి చేవెళ్లకి సమయానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కోరా హడావిడిలో వచ్చేముందు విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యత ఇదంతా శంకర్ పల్లి ఎంఈఓ కి, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి కి తెలియకుండానే జరుగుతుందా విద్యార్థి సంఘం నాయకులు బయట పెట్టేంత వరకు తెలుసుకోలేకపోయారు అంటే వారి విద్య పర్యవేక్షణ ఎంత నిర్లక్ష్యంగా ఉందో తేటతెల్లమైంది. వీరి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలో కాకుండా విద్యార్థులు ఇలాంటి పర్మిషన్ లేని పాఠశాలలో అడ్మిషన్ తీసుకొని నానా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే స్థాయికి వస్తున్నాయి. కాబట్టి దీని అంతటికి కారణమైన ఎంఈఓ పై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా నిలిపివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) గా డిమాండ్ చేస్తున్నాం. ఎలాంటి చర్యలు తీసుకోకపోతే పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు అశోక్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ పాల్గొన్నారు .

# రంజాన్ మాసం మనకు నేర్పే మంచి విషయాలు






తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అస్లాంఖాన్ ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,శ్రీ ఏలూరి శ్రీనివాసరావు , టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ , రెడ్డి , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు, ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది. అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు, సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని, మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని,ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం,అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసు రావు, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు తాళ్లూరు శ్రీకాంత్, ఏలూరి కోనర్, నాలుగో తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు బిక్కు నాయక్, కాంపాటి వెంకటరమణ, డ్రైవర్ సంఘ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శుల, సయ్యద్ జిలాని, ఏమే హాలీం , ఎండి ముజాహిద్ , ఎం ఏ గౌస్ , తాజుద్దీన్, జహీరుద్దీన్ , జి పుల్లయ్య రెవెన్యూ అసోసియేషన్, శేఖర్ రంజాన్ అలీ యుటిఎఫ్ అధ్యక్షులు, డాక్టర్ రమేష్ బాబు, , పరిషిక పుల్లయ్య మేదరమెట్ల సుబ్బయ్య కళ్యాణ నాగేశ్వరరావు షేక్ మున్సూర్ శ్రీ వెంకటరావు వై వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

విద్యాశాఖ అధికారి బి.సత్యనారాయణ సింగ్.



**విజేత చిలకలూరిపేట :** పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని విద్యాశాఖ అధికారి బి. సత్యనారాయణ సింగ్ ఆదివారం పాత్రికేయులకు తెలిపారు. ఏ.ఎం.జి, వేద పాఠశాల, మోడరన్ గ్రీన్ వ్యాలీ, భారతరత్న ఇందిరాగాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల, ఎస్పీ టిఆర్కేమ్, చైతన్య లిటిల్స్ ఎలైట్, ఆర్ వి ఎస్ సి వి ఎస్ ఉన్నత పాఠశాల, భాష్యం, శారద జడ్పీ ఉన్నత పాఠశాల, పసుమర్రు జడ్పీ ఉన్నత పాఠశాల, చార్లెస్ పాఠశాల,ఇలా 11 సెంటర్ లను ఏర్పాట్లను పరిశీలించామన్నారు.సుమారుగా 2,602 మంది విద్యార్థులు రెగ్యులర్,340 ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని,117 సిబ్బందిని ప్రభుత్వం ఇప్పటికే నియమించిందని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి


డి డి ఓ స్టీవా రెడ్డి




**విజేత నల్లజర్ల :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డిడిఓ స్టీవా రెడ్డి సందర్శించారు. సందర్భంగా గ్రామాల్లో ఇంటి పన్నులు సంబంధించి రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్షరాంధ్ర పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో. ఎం వి ఎస్ సత్యనారాయణ. డిప్యూటీ ఎంపీడీవో సింహాద్రి రావు. వెలుగు ఏపీఎం శ్యాంసుందర్.. ఏపీవో కే త్రినాథ్. అంగన్వాడి వర్కర్లు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు. సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అంగన్ వాడి భవనం ప్రారంభోత్సవం

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలోని మైలారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నివాస సౌకర్యాలు, చిన్నారుల సంరక్షణ, పోషణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ భూక్య సమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య,స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ కల్లూరి కిషోర్



**విజేత, ములకలపల్లి :** ముత్యాలంపాడు గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ కల్లూరి కిషోర్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం సర్పంచ్ కల్లూరి కిషోర్ మాట్లాడుతూ.ప్రజా పరిశుభ్రత పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని,గ్రామ పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు.పంచాయతీ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యాలయం లో ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు నిర్వహిస్తామని,పారిశుద్ధ్య కార్మికులకు ప్రధానమంత్రి సురక్షత బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి ప్రీమియం పథకాలలో నమోదు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి కిషోర్ తో పాటు గ్రామ ఉప సర్పంచ్ ఈసం శ్రీలత పంచాయతీ సెక్రెటరీ బి ,నాగమణి గ్రామ పెద్దలు మడివి సీతారాములు, సున్నం పార్వతి, యువ నాయకులు మడకం నరసింహారావు వార్డ్ నెంబర్స్ ఈసం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మమ్మ నగర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు మోతీ రామ గౌడ్ బుడగజంగం నాయకుడు కాశీరామ్ మరియు సింగీతం గ్రామానికి చెందిన యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం ఎమ్మెల్యే స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## పిల్లల భవిష్యత్తుకు పునాది ప్లే స్కూల్‌లు: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ 295 డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ను ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఘనంగా ప్రారంభించారు. డిపీఎస్ స్కూల్ మార్గంలో ఏర్పాటు చేసిన ఈ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, ప్లే స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్లే స్కూల్ అనేది పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే ప్రదేశమని పేర్కొన్నారు. చిన్నారుల్లో ఉత్సుకత, సృజనాత్మకత, దయ వంటి విలువలను పెంపొందిస్తూ ఆటల ద్వారా నేర్చుకునే ఆనందాన్ని కలిగించే వేదికగా ప్లే స్కూల్‌లు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతరావు, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్లే స్కూల్ నిర్వాహకులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ములకలపల్లి పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలతో ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**విజేత, ములకలపల్లి :** గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొనియాడారు. ములకలపల్లి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎండ, వాన అని చూడకుండా కష్టపడే కార్మికులను గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి, శాలువాలతో సత్కరించారు. కార్మికులు తమ పనిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మాస్కులు, గ్లౌజులు ధరించాలని ఆయన సూచించారు. సమాజంలో అందరికంటే ముందుగా నిద్రలేచి, మన గల్లీలను శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. తెలిపారు ఈ కార్యక్రమానికి ములకలపల్లి సర్పంచ్ కొర్స చంద్రలేఖ ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు ఎంపీ ఓ రమేష్ జిపి సెక్రెటరీ చేకూరి రవికుమార్ వార్డు సభ్యులు ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కారం సుధీర్ కుమార్ సురభి రాజేష్ సెనగపాటి రవి మడకం చిరుమప్ప పాలకుర్తి సమిత్ గుంద్రు సాయి ముదిగొండ శివ గ్రామస్తులు ఉన్నారు

## మండలంలో అక్షరాంధ్ర పరీక్షకు 3200 మంది హాజరు

దేవరపల్లి ఎంపీడీవో సిహెచ్ నాగార్జున్ రవు







**విజేత దేవరపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్షరాంధ్ర కార్యక్రమం దేవరపల్లి మండలం నందు అన్ని స్కూల్స్ అక్షరాంధ్ర పరీక్ష నిర్వహించామని దేవరపల్లి ఎంపీడీవో సిహెచ్ నాగార్జున్ రావు తెలియజేశారు. మండలంలో 3600 మంది నిరక్షరాస్యులను గుర్తించి. గత మూడు నెలల నుండి రాత్రిపూట బడులు నిర్వహించామని అందులో భాగంగా. పరీక్షలు నిర్వహించడం పరీక్షలకు 3200 మంది హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు., అంగన్వాడి వర్కర్స్ పర్యవేక్షణలో వెలుగు సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది వారందరినీ పరీక్ష కేంద్రాలకు తరలించి పరీక్షలు రాయడం జరిగిందని వీరికి సంబంధిత మార్కులను వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షల పర్యవేక్షణను ఎంపీడీవో సిహెచ్ నాగార్జున్ రావు ఏపీవో శ్రీనివాసరావు. వెలుగు ఏపీఎం పర్యవేక్షించారు.

## మంత్రి సంధ్యారాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెంటాడ మండల నాయకులు



**విజేత మెంటాడ :** స్త్రీ శిశుసంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలు కార్యకర్తలు అభిమానులు మధ్య సాలూరులో స్వగృహం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి సంధ్యారాణి జన్మదిన వేడుకలకు మెంటాడ మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లి ముసలి నాయుడు, గెద్ద అన్నవరం తదితరులు మంత్రి సంధ్యారాణికి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపిపార్టీకి నిస్వార్ధంగా ఎన్నో సేవలందించిన. మీకు మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

## ఫీజు పోరు దీక్షకు తరలిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుతో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న "ఫీజు పోరు దీక్షకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ డబ్బులు విడుదల కాకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, బగ్గలి అజయ్, చంద్రకాంత్, సాయి బసవ, దయానంద్, సందేశ్, సందీప్, నరేష్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగల్చవద్దు

**పిల్లలను ఒంటరిగా ఈతకు పంపొద్దు**

**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**




**విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్: పిల్లలకు ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. పిల్లలకు నీటి లోతు తెలియకపోవడం వల్ల జారి నీటిలో పడిపోయే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒకవేళ పిల్లలకు ఈత నేర్పించాలని అనుకుంటే తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరగకముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలే విషాదంగా మారకూడదని అన్నారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని చదువు లేదా ఇతర మంచి విషయాలు నేర్పించాలని ఆయన సూచించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ఇఫ్తార్ విందులో ఉపవాస విరమణ చేయించారుఅనంతరం అందరితో కలిసి భోజనం చేసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ రంజాన్ మాసం సౌహార్దం, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన నెల అని తెలిపారు సమాజంలో శాంతి, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ మునగపాటి నవీన్

**99 రోజునల ప్రగతి ప్రణాళికలో గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన పాలకవర్గం**





**విజేత మహేశ్వరం :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో99 రోజుల ప్రణాళికలో భాగముగా గ్రామ పంచాయతీ మహేశ్వరం కార్యాలయము నందు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అధ్యక్షతన పంచాయతీ పాలక వర్గము గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించడం జరిగింది అలాగే పంచాయతీ సిబ్బందికి కాస్మోటిక్స్ అయిన సబ్బులు , నూనెలు అందజేయడం జరిగింది పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం విషయములో గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు .ఇట్టి కార్యక్రమములో సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి అని ,కార్మికులు గ్రామాన్ని తమ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రజలందరూ ఆరోగ్యముగా ఉంచేందుకు గాను గ్రామాన్ని శుభ్ర పరిచి,గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా మరియు గ్రామం అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయము అని కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీ తరుపున మరింత మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపినారు. ఇట్టి కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్,,వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ ,షేక్ అజమ్ , కాడమోని స్వాతి,వత్తుల శాలిని,కాకి పరమేష్,దిద్దెల శ్రీశైలం,ఆకుల వీరబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్, రెవెల్లె చంద్రమౌళి, నాయకులు సున్నం కృష్ణ , పంచాయతీ కార్యదర్శి సుజాత ,పల్లె దవాఖాన డాక్టర్ స్వప్న , హెచ్ఏఎఫ్ డీ జీ లిల్లి ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు అందించిన శ్రీ రామదాసు భక్త మండలి







**విజేత,గణపురం :** గణపురం మండలం ఆదివారం పాప విమోచన ఏకాదశి పర్వదినాన భద్రాచల సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ వారు అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించి గోటితో ఒలిపించిన రెండు క్వింటాల 10 కేజీల తలంబ్రాలను శ్రీ రాముల వారి కళ్యాణం లో వినియోగించుటకు వేద బ్రాహ్మణులచే పూజలు జరిపించి ఆలయ ఈవో కి అందించడం జరిగింది. అలాగే భద్రాచలంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు భక్తుల నుండి సేకరించిన సుమారు 14 క్వింటాళ్ల బియ్యాన్ని తానీషా భవనంలో అందించడం జరిగింది. ఈవో మాట్లాడుతూ రామదాసు భక్తి మండలి వారు ఈ కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నారని ఆనాడు ఆ రామదాసు చూపిన బాటలో నడుస్తూ రామదాసు భక్తి మండలి వారు హిందూ సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అధికారులు రామదాసు భక్త మండలి కోటి కోటి తలంబ్రాలు దీక్ష సభ్యులు సుమారు 400 మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**పోచారం తండా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభశీ**





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కోల సీతా బాయి వార్డ్ మెంబర్స్ మరియు పలువురు గ్రామస్థులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు పోచారం తండా అభివృద్ధి కోసం రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు గ్రామంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు అలాగే గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, తండాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు

# ప్రజా పాలన -- ప్రగతి నివేదిక: అశ్వరావుపల్లిలో ఘనంగా వైద్య శిబిరం





**విజేత : రఘునాథ్ పల్లి :** రఘునాథపల్లి మండలంలోని అశ్వారావు పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన--ప్రగతి నివేదిక' 99 రోజుల ప్రణాళికలో భాగంగా, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి సబ్ సెంటర్ పరిధిలో 9వ రోజు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా పరిధిలోని నాలుగు గ్రామాల ప్రజాప్రతినిధులు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు చేపట్టారు.

**నిర్వహించిన పరీక్షలు -- సూచనలు:**

వైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన వారికి బీపీ, షుగర్ పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, మెరుగైన ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని వైద్య సేవలను పర్యవేక్షించారు: కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ (కుసుంబాయి తండా సర్పంచ్) చైతన్య రాజు (అశ్వారావుపల్లి సర్పంచ్) శాఖ సురేష్ (జాఫర్ గూడెం సర్పంచ్) మోతీలాల్ (వేపలగడ్డ సర్పంచ్) వైద్య బృందంలో సీహెచ్ఓ ధరావత్ రామకిషన్, హెల్త్ సూపర్వైజర్ పి. సుజనా రంజని, ఏఎన్ఎం ఎం. యాదలక్ష్మి, ఆశా వర్కర్లు మంజుల, అనిత తదితరులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. అంకితభావంతో పనిచేయాలి: సీహెచ్ఓ రామకిషన్ ఈ సందర్భంగా సీహెచ్ఓ ధరావత్ రామకిషన్ మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లు గ్రామాల్లో డోర్-టు-డోర్ తిరిగి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. "గ్రామాల్లో గుర్తించిన ఆరోగ్య సమస్యలను వెంటనే మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందుండాలి." గ్రామాల్లో ఏవైనా వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాలని, తద్వారా సత్వరమే స్పందించి తగిన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైడ్రా చర్యల వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? సిపిఐ నారాయణ కీలక వ్యాఖ్యలు



**విజేత, :-** కుత్బుల్లాపూర్ బాచుపల్లి ప్రాంతంలోని ప్రణీత్ అంటిలియా గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన కూల్చివేతలపై సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో స్టే ఉన్నప్పటికీ గ్రీన్ బెల్ట్ ప్రాంతాల్లో ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి చర్యలు తీసుకునే అధికారం అధికారులకు లేదని, అయినప్పటికీ హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టడం చట్టానికి విరుద్ధమని ఆయన అన్నారు.ఆదివారం నారాయణ బాచుపల్లిలోని ప్రణీత్ అంటిలియా కాలనిని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువులు మరియు ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేయడాన్ని సిపిఐ పార్టీ స్వాగతించిందని తెలిపారు. ఆ సంస్థకు రంగనాథ్ వంటి అధికారి ఉండటం కూడా సంతోషకరమేనని చెప్పారు. అయితే ఇటీవల జరుగుతున్న చర్యల వల్ల హైడ్రాకు మద్దతు ఇవ్వాలా అనే విషయంపై పునరాలోచించాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు.హైడ్రా చర్యల వెనుక రాజకీయ ఒత్తిడులు, రియల్ ఎస్టేట్ ప్రభావం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని నారాయణ ఆరోపించారు. కాలనీ వాసులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో వారికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ, చెరువుల పరిరక్షణ వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు మంచి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నప్పటికీ, ఇలాంటి ఘటనల వల్ల హైడ్రాపై చెడు అభిప్రాయం ఏర్పడుతుందని అన్నారు.రోడ్డు పేరిట కాలనీ గోడలను కూల్చివేయడం అన్యాయమని, దీనిపై హైడ్రా కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ లైన్లు, ఎలక్ట్రిక్ కేబుళ్లు దెబ్బతినడం వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.కోర్టులో సమస్యను త్వరగా పరిష్కరించుకోవాలని, ఈ విషయంలో సిపిఐ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని నారాయణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, కాలనీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, కార్యదర్శి వెంకట్ రమణ, సిపిఐ బాచుపల్లి సహాయ కార్యదర్శి దస్తగిరి,నివాసితులు పాల్గొన్నారు.

# బనవాసి జవహార్ నవోదయ విద్యాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీ సరస్వతి మాత, వినాయక ఆలయ ప్రతిష్ట ప్రారంభోత్సవం







**విజేత ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు పట్టణం నందు జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలలో నూతనంగా నిర్మించిన శ్రీ సరస్వతి మాత, వినాయక ఆలయం ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, విగ్రహ ప్రతిష్ఠ, యాగాలు, కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ పద్మావతి గారు, కే వెంకటేశ్వర్లు, ఏకే బసవరాజ్,భాస్కర్, విద్యాలయ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పి టి సి మెంబర్స్ , విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.పద్మావతి హాజరయ్యారు.

**ముఖ్యమైన అంశాలు:**

**విగ్రహ ప్రతిష్ఠ:** మూలవిరాట్టు ప్రతిష్ఠాపన వివరాలు.

**కుంభాభిషేకం:** ఆలయ గోపురంపై కలశాల పూజా కార్యక్రమాలు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఈ పద్మావతి మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్క సిబ్బందికి పూర్వ విద్యార్థులకు మరియు విద్యార్థులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణంలో ముందుండి నడిపించిన ఏకే బసవరాజ్ (పిజిటి హిస్టరీ), ఎస్ .భాస్కర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, ఈ ఆలయ నిర్మాణం లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేయడమైనది.

# పనీర్ వర్సెస్ గుడ్లు.. బ్రేక్ ఫాస్ట్‌లో ఏది బెస్ట్..?

## అసలు విషయం తెలిస్తే అవాక్కే..




బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు, పనీర్.. ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. రెండూ ప్రోటీన్ నిండిన ఆహారాలే. అయితే బరువు తగ్గడానికి, కండరాల పెరుగుదలకు, రోజంతా శక్తి కోసం ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలి..? గుడ్లను ఎందుకు పూర్తి ప్రోటీన్ అంటారు? పనీర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎలా మేలు చేస్తుంది..? మీరు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ చేయాలనుకుంటే చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ తక్షణ శక్తితో పాటు పోషకాలు, ముఖ్యంగా ఎక్కువ ప్రోటీన్ కావాలంటే గుడ్లు, పనీర్ మంచి ఎంపికలు. ప్రోటీన్ అధికంగా ఉండే ఈ రెండు ఆహారాలు పోషకమైనవిగా ఉండటంతో పాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇవి బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. కాబట్టి చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడతారు. కాబట్టి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మరింత మంచిదో ఇప్పుడు చూద్దాం.

### ఉడికించిన గుడ్లు: ఎందుకంత స్పెషల్?

గుడ్లను పూర్తి ప్రోటీన్ ఆహారం అంటారు. అంటే ఇందులో మన కండరాలు పెరగడానికి కావాల్సిన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఉదయం కనీసం రెండు గుడ్లు తింటే మీ మెదడు చురుకుగా పనిచేస్తుంది. జీవక్రియ, శక్తి స్థాయిలు మెరుగవుతాయి. గుడ్లలోని కొవ్వులు కంటికి కూడా చాలా మంచివి. ఒక పెద్ద గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ దొరుకుతుంది. ప్రత్యేకంగా గుడ్డులోని తెల్లసొన తక్కువ కేలరీలతో స్వచ్ఛమైన ప్రోటీన్‌ను అందిస్తుంది. గుడ్లను ఉడికించి, ఆమ్లెట్‌గా లేదా అల్పాహారంగా చాలా విధాలుగా తినవచ్చు.

### పనీర్ ఎందుకు బెటర్..?

పనీర్ అనేది అత్యుత్తమ నాణ్యత గల ప్రోటీన్ యొక్క పవర్‌హౌస్. కండరాల పెరుగుదలకు, రోజంతా స్థిరమైన శక్తికి ఇది చాలా అవసరం. పనీర్ నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందుకే తిన్న తర్వాత చాలాసేపు ఆకలి వేయదు. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది పాలతో తయారు చేస్తారు కాబట్టి పనీర్‌లో కాల్షియం, పాస్పరస్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఎముకలు, దంతాలను గట్టిగా ఉంచుతాయి. పనీర్ ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా స్థిరమైన శక్తిని ఇస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారు ఉదయం తినడానికి ఇది సరైన ఆహారం.

### ఏది బెస్ట్..?

గుడ్లు పనీర్ రెండూ దాదాపు ఒకే రకమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. కాబట్టి ఒకదాని కంటే మరొకటి గొప్పదని చెప్పలేం. ఆరోగ్య నిపుణుల సలహా ఏంటంటే.. మీ ఆహారంలో అభిరుచి, పోషకాల వైవిధ్యాన్ని కొనసాగించడానికి.. ఒక రోజు ఉడికించిన గుడ్లు తింటే.. మరుసటి రోజు ఒక కప్పు పనీర్ తినండి. రెండింటి ప్రయోజనాలు పొందండి..

# స్వీట్ పొటాటో తింటే ఆరోగ్యానికి ఇన్ని లాభాలా..!

## మరీ.. షుగర్ ఉన్నవాళ్లు తినొచ్చా..?




చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. అయితే, షుగర్ ఉన్నవారు చిలగడ దుంప తింటే ఏమౌతుందో తెలుసా.. ? చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. చిలగడదుంప రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు, పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనిని తిన్న తర్వాత త్వరగా ఆకలిగా అనిపించదు. బరువును నియంత్రణలో ఉంచుతుంది. చిలగడదుంప నుండి గరిష్ట ప్రయోజనం పొందడానికి, దాని సరైన ఉపయోగం తెలుసుకోవడం కూడా ముఖ్యం. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..కొంతమంది చిలగడదుంపలను ఉడకబెట్టడం లేదా కాల్చి తింటారు. ఈ పండును పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తినవచ్చు. ఈ మృదువైన దుంప తినడానికి సులభం. విటమిన్ ఏ పుష్కలంగా లభించే ఈ చిలగడదుంపల్లో విటమిన్ 6, మెగ్నీషియం, విటమిన్ సీతోపాటు, అధిక ఫైబర్, తక్కువ కొవ్వు , కేలరీలతో నిండి ఉంటుంది.

# వంటగదిలోని నూనె మరకలు, జిడ్డు పాత్రలను ఈ టిప్స్ తో క్షణాల్లో శుభ్రం చేసుకోండి..

## అద్దంలా మెరిసిపోతాయి



దీపావళి పండగ వచ్చేస్తోంది. దీపావళికి ఇంటి శుభ్రం చేయాలంటే ఒక పెద్ద యుద్ధమే చేయాలని భావిస్తారు. ముఖ్యంగా వంటగదిని శుభ్రం చేయడానికి చాలా సమయం పడుతుంది. ఎందుకంటే గోడల నుంచి వంట ఇంట్లో ఉండే పాత్రలు కూడా జిడ్డుగా ఉంటాయి. కనుక వీటిని శుభ్రం చేయడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఈ పనిని సులభతరం చేసే కొన్ని పద్ధతుల గురించి తెలుసుకుందాం.. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా నూనె జిడ్డు,మరకలను సులభంగా తొలగించవచ్చు. అలంకరణ నుంచి షాపింగ్, ఇంటిని శుభ్రపరచడం వరకూ దీపావళి పండగకు సన్నాహాలు కొన్ని రోజుల ముందు నుంచి మొదలు పెడతారు. ఎందుకంటే దీపావళి పండగకు ఇంటి మూల మూల శుభ్రం చేసుకోవాలని భావిస్తారు. అందుకనే దీపావళికి ముందు ఇంటిలో పాత వస్తువులన్నింటినీ తొలగిస్తారు. ఇంటి మూల మూలను శుభ్రం చేస్తారు. కిటికీలు, తలుపులు, పూజ గదిని, వంట గదిని శుభ్రం చేయడం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. అయితే వంటగదిని శుభ్రం చేయడం అంటే ఒక యుద్ధమే చేయాలి. ఎందుకంటే వంట గది గోడలు, జిగురుతో ఉంటాయి. ఇంక వంట గదిలో ఉండే పాత్రలు, సీసాలు కూడా జిడ్డుగా.. నూనె మరకలతో శుభ్రం చేయడం ఒక సవాలుగా ఉంటుంది. అయితే కొన్ని చిట్కాలతో ఈ పనులను త్వరగా పూర్తి చేయవచ్చు.

**బేకింగ్ సోడా:** వంట గదిలోని గోడలపై జిడ్డు మరకలు ఉంటే.. వాటిని ఎక్కువసేపు రుద్దడానికి బదులుగా, బేకింగ్ సోడా, నిమ్మరసం వేసి పేస్ట్‌గా తయారు చేసి అప్లై చేయండి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి శుభ్రం చేసుకోండి. ప్రత్యామ్నాయంగా.. డిష్ వాషింగ్ లిక్విడ్‌ను గోరువెచ్చని నీటితో కలిపి గోడలను శుభ్రం చేయవచ్చు.

**వెనిగర్:** జిడ్డుతో ఉండే వంటగది గోడలను శుభ్రం చేయడానికి వెనిగర్ నీటి మిశ్రమాన్ని సిద్ధం చేయండి. దీనిని స్ప్రే బాటిల్‌లో పోసి గోడలకు అప్లై చేయండి. కనీసం 20 నిమిషాలు ఇలాగే ఉంచి తర్వాత గోడలను స్క్రబ్బర్‌తో తుడవండి.

# కవన బైరాగి.. గోరటి వెంకన్న



అంబేద్కర్ వర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా

తెలుగునాట ఎందరో వాగ్గేయకారులున్నారు. మధ్యయుగాల నుంచి జీవన్ముక్తిని అన్వేషిస్తూ పాటలు పాడిన భక్త కవులున్నారు. ఒక్కొక్కరిది ఒక్కో శైలి, ఒక్కో చారిత్రక సందర్భం. ఆధునిక యుగంలో ప్రజల కోసం కైగట్టి పాడిన వారెందరో ప్రపంచ ప్రసిద్ధి చెందారు. అమెరికన్ ప్రజా వాగ్గేయకారుడు బాబ్‌డిలాన్‌తో పోల్చతగ్గ ఏకైక ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న. ప్రజల కష్టాల్ని, ఆనందాల్ని, హింసల్ని, దుఃఖాన్ని, కన్నీటిని, పీడల్ని కళ్లకు కట్టినట్టు అద్భుతంగా పట్టుకొని సమాజం ముందుంచుతారు. వివక్షను, అన్యాయాల్ని, ఆధిపత్యాన్ని, అణచివేతను, ధైర్యంగా గొంతెత్తి పాడి ప్రజల తరఫున ఒక పోలికేకగా, ఆర్తగీతిగా మారిపోతాడు. గోరటి వెంకన్న పాట వినని తెలుగువాడు, పాటలు లేని వేదికలు లేవంటే అతిశయోక్తి కాదు. గోరటి వెంకన్న పాట వింటే%ౌ% బతుకు మీద ఒక ఆశ జనిస్తుంది. మృత్యువుకు చేరువలో ఉన్న ఒక వృద్ధుడిలో జీవితేచ్ఛను రగిలిస్తుంది. ఒక రైతు హృదయం తూనీగలా ఉప్పొంగుతుంది. ఒక సగటు మనిషికి పాట ఒక ఆయుధంలా మారుతుంది. బాధాసర్పదష్టులకు గుండెనిబ్బరాన్ని ఇస్తుంది. సత్యాన్వేషకులకు ఒక కొత్త దారి కనబడుతుంది. పల్లెలు సంబురం చేసుకుంటాయి. పక్షులు వేలకు వేలు ఆకాశంలో ఎగిరినట్టు అతని పాట చిత్రభ్రమలకు గురిచేస్తుంది. జీవితాన్ని మరింత మధురఫలంగా మారుస్తుంది. గోరటి వెంకన్న పాట వింటే దుఃఖనదులు పొంగుకొస్తాయి. గల్లి చిన్నదెట్లయిందోనన్న ప్రశ్న మొదలవుతుంది. ప్రశ్నలు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొచ్చి వ్యవస్థను కుళ్లబొడుస్తాయి. పల్లెలు ఎందుకు కన్నీరు పెడుతున్నాయి? సమస్త వృత్తుల జీవన సౌందర్యం, పనిముట్లు ఎట్లా ఆగమైపోయినాయో! పాట తేటతెల్లంజేసి నిద్రాణంగా ఉన్న మెదళ్లను తట్టిలేపుతుంది. గ్లోబలైజేషన్ ఆక్టోపస్‌లా విస్తరించినాక పల్లెలు, పల్లెల జీవనం విధ్వంసానికి గురయ్యాయి. గోరటి వెంకన్న ఈ ధ్వంస రచనను చూసి దుఃఖించి, వేదనకు గురై 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించిన కుట్రల' అంటూ అద్భుతంగా రాసి ప్రజలను ఆలోచింపజేసి పాలకులకు సవాలు విసిరిండు.

వెంకన్న పాటలు ఎరిక్ క్లాప్‌టన్‌ను, ట్రేసీచాప్‌మన్‌ను, బాబ్ డిలాన్‌ను గుర్తుకుతెచ్చి పాలమూరు నేల నుంచి విశ్వగీతాన్ని విన్పిస్తున్నట్లుంటుంది. పాలమూరు దుఃఖాన్ని ప్రపంచ దుఃఖంగా మార్చి ప్రపంచంలో వేదన, దుఃఖం ఒక్కటేనంటూ విశ్వగీతికలు అల్లుతాడు. వీరి పాటలు వింటూ మనల్ని మనం మరిచిపోతాం, మనలో పాట అంతరాంతరాల్లో ప్రవహిస్తుంది. పాట సిరలు ధమనుల్లోకి చొరబడి నిన్ను ద్రవీభూతుణ్ని చేస్తుంది. జ్వరపీడితుణ్ని చేస్తుంది. మనలో ఇంకిపోయిన మనిషి జాడను పట్టుకొస్తుంది. మన జీవన లాలసను సున్నితంగా మీటుతుంది. వెంకన్న పాట నిస్సారమైన బతుకులకు ఆశను చిగుర్చి సారవంతం చేస్తుంది!

గోరటి వెంకన్న పాటలు వింటే సంచారులు, బైరాగులు, సిద్ధులు, నాథ్‌లు, జంగమ దేవరలు, అచల సాంప్రదాయులు, బౌద్ధ సాధకులు, శ్రమణులు, భక్తకవులు అందరూ స్మరణకొస్తారు. కబీరు, బుద్ధుడు, పోతులూరి వీరబ్రహ్మం, దున్న ఇద్దాసు లాంటి వైతాళికులు కళ్లముందు కదలాడుతారు. వారి వారసత్వమంతా పుణికిపుచ్చుకుని పాటను అపురూప దృశ్యకావ్యంగా, ఒక గొప్ప ప్రదర్శనగా, సాంప్రదాయ జీవన లక్షణంగా చూపి మనల్ని కరిగిస్తాడు, కలవరపెడతాడు, ముగ్ధుల్ని చేస్తాడు, మురిపిస్తాడు. జీవితంలోని అనేక పార్శ్వాల్ని తట్టుకుంటూపోతాడు. అగోరటి వెంకన్న పాటల జడివానలో తడిసిముగ్ధులైనవారు కోట్లల్లో. ఏ ప్రాంతం వారైనా వెంకన్న పాటని హత్తుకుంటారు. వెంకన్న పాటల నదిలో దూకి ఈదులాడుతారు. 'నిర్వికారి యొక్క చిరునవ్వు వెన్నెల' 'సెరువు ఊరి సెంద్రవంక' లాంటి ప్రాకృతిక సౌందర్యంలో పడి కొట్టుకుపోతాం. 'గాలి పెదవుల తాకి వెదురు గానాలు– నీలిమబ్బుల జూసి నెమలి నాట్యాలు వద్ది మద్దెల మీద వల్లంకి తాళాలు– ఆటపాటల దరువు కడలి తొలి గురువు' 'వల్లంకి తాళం' కవితలో అడవిలో రుతు సంచారం, ప్రకృతి విన్యాసాలు, ఆటలు, పాటలు స్థావర జంగమమంతా శివుని విబూదిలా కనిపించే చిత్రాలను అడవిలో చూపుతాడు, అడవే తొలిగురువు అని చాటింపు వేస్తాడు. గోరటి వెంకన్నలా పల్లెల్ని, పల్లెల సోయగాల్ని, వాటిలో జీవన తాత్వికతను పట్టుకున్న కవిని మనం చూడగలమా! నల్లతుమ్మలు, ఇసుక తెన్నెలు, గువ్వగూడులు, కానుగ నీడలు, మోదుగు మొగ్గలు, పానాదులు, చెరువులు, చెలుకలు, గునుగుపూలు, నీడలు, మొండిగోడలు, పరుపు బండలు, పైరగాలులు, తీతువు పిట్టలు, తిప్పతీగలు ఈ కవి హృదయంలో చొరబడి పరమాద్భుత కవితా వస్తువులుగా వెలిగిపోతాయి. ఏ ఇతివృత్తాన్ని తీసుకున్నా లోతుగా అన్వేషించుకుంటూ, అద్భుత పదచిత్రాలు అల్లుకుంటూ పోతాడు. మంత్రముగ్ధులు కావడం, నిశ్చేష్టులుగా మారిపోవడం ప్రేక్షకుల వంతవుతుంది. వీరి సత్యాన్వేషణకు, కొనగోటిపై కవితలను అల్లే నైపుణ్యానికి అబ్బురమనిపిస్తుంది.

వెన్నెల మీద ఎన్ని పాటలు రాలేదు, ఎందరు కవులు యుగళగీతాలు రాయలేదు. కానీ, గోరటి వెంకన్న చూసిన తీరు తెలుగు సాహిత్యంలోనే కాదు, ప్రపంచ సాహిత్యంలోనూ మరెవ్వరూ చూడలేదు. 'ఏటి తెప్పల నీదె పడవల పయనించు బంటి సుక్కల తోడి వెంటబడి కేళించు– నీలంపు మెత్తని నింగి తివాసిపై పసుపు లేత రంగు పరద ముసుగేసుకుని'– అంటూ వెన్నెలను అనేక పదచిత్రాలతో వర్ణిస్తుంటే ప్రబంధ కవులకే ఈర్ష్య కలుగకమానదు. ఏ కవియైనా సరే వర్ణనల సోయగాలకు పరమానందభరితుడు కాక తప్పదు. అంతటితో ఆగక 'రబయించి శయనించు వెన్నెల– రేయి మలిజాములో నవ్వు వెన్నెల' అంటాడు. 'పశువుకొక చింత, కసాయికొక చింత– ధర్మునకొక చింత, కర్మునకొక చింత నాకు నా చింత తనకు తన చింత' అని అంటుంది అక్క మహాదేవి. అట్లాగే అక్క మహాదేవి బసవేశ్వరుడి అనుభవమంటపంలో చేరి చెన్నమల్లికార్జుణ్ని వలచి చెప్పిన వచనాలను గుర్తుకుతెస్తాడు వెంకన్న. అచల సాంప్రదాయ భక్తకవులను, పాల్కుర్కి సోమనాథుని స్ఫురణకు తెస్తాడు. అవధూత కాశన్న, అచలముని జేజయ్య, హఠయోగి చెన్నదాసు, చెంచు మల్లయ్య ఆధ్యాత్మిక గుబాళింపు తన పాటల్లో ప్రవహింపజేస్తాడు. 'వల్లంకి తాళం' కవితా సంకలనానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆలసెంద్రవంక, ఏకునాదంమోత, పూసినపున్నమి, రేల పాటలు వీరి ఇతర రచనలు. ఇవే గాక తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సారథి స్ఫూర్తిని రగిలించే ఎన్నో పాటలు రాశారు. తెలంగాణ వచ్చాక జలవనరులు, అభివృద్ధి ఫలాలు, తెలంగాణ అస్తిత్వం వల్ల ప్రజల భావోద్వేగాలపై 'రాములోరి సీతమ్మో సీతమ్మోరి రామయ్యో' అంటూ అద్భుత గేయం రాశారు. రాష్ట్ర రాజధానిలో బాబా సాహెబ్ అంబేద్కర్ 152 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పుడు 'బోధి నీడలో కొలువయిన ఓ ముని– వీధివీధిలో నీ వెలుగే ఆమని' అంటూ అద్భుతమైన పాట రాసి వారి వ్యక్తిత్వాన్ని, దార్శనికతను పాటలో స్ఫురింపజేశారు. ఈ పాటలు వినకపోతే జీవితంలోని ఒక అద్భుతమైన రాగరంజితమైన పార్శ్వం కోల్పోయే వారమని అనుకునేవారు లక్షల్లో ఉంటారు.

పాట ఎంకన్న హృదయంలో, ఇతరుల హృదయాల్లో గుడి కట్టుకుంటుంది. వీరు సామాజిక తాత్విక, ప్రాకృతిక పాటలే గాక సినీగేయ రచయితగానూ ఎన్నో సినిమాలకు పాటలు రాశారు. కుబుసం (పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల) మొదలుకొని శ్రీరాములయ్య, వేగుచుక్కలు, బతుకమ్మ, బందూక్, మల్లేశం, దొరసాని, షరతులు వర్తిస్తాయి, శీష్‌మహల్, అన్నదాత సుఖీభవ, మేమ్ ఫేమస్, ఎన్‌కౌంటర్, ఈసారైనా, నగరం నిద్రపోతున్న వేళ తదితర సినిమాలకు రచయితగా, నటుడిగా తన కళావైదుష్యాన్ని అందించారు. గోరటి వెంకన్నలో పాట ప్రాణవాయులీనమై తుంది కానీ, కవిత్వంలో కూడా ఎవరు చిత్రిక పట్ట లేని ఇమాజినేషన్స్, నుడికారాలు, భావుకత్వం ఆయన పండిస్తారు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు– నా యిచ్చయే గాక నాకేటి వెరపు?.. మాయమయ్యెదను నా మధురగానమున' అని దేవులపల్లి కృష్ణశాస్త్రి రాసినట్టు%ౌ% గుర్రం జాషువా పద్య వైదుష్యాన్ని అమితంగా ఇష్టపడే గోరటి వెం కన్న కవిత్వం నిండా ఆకలి మంటలు, అన్నార్థుల దుఃఖాలు, పల్లె విరాట్ చిత్రికలు వినీల నిర్మల కళిందసుతా నవనాట్య సంపదల్ గుభాళిస్తాయి. గుర్రం జాషువా గారన్నట్టు విశ్వనరుడు తెలు గునేల మీద జోల పట్టుకుని తిరిగే కవన బైరాగి గోరటి వెంకన్న.

# గాజాపై ట్రంప్ ప్లాన్‌ను స్వాగతిస్తూ మోదీ ట్వీట్..

## ప్రధాని పోస్టును రీపోస్టు చేసిన అమెరికా అధ్యక్షుడు



ఇజ్రాయెల్– హమాస్‌ల (Israel-Hamas) మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం (Gaza Plan) ముగింపుకు ట్రంప్ (Donald Trump) సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ (India) కూడా స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (PM Modi) ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రీపోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%ాఏ వీశీఱ%) మంగళవారం తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండానే ట్రంప్ రీపోస్టు చేశారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మోదీ పోస్టును ట్రంప్ రీపోస్టు చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు. చర్చల అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలస్తీనాలో దీర్ఘకాలంగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో రూపొందించిన 20 సూత్రాల ప్రణాళికను వారు విడుదల చేశారు. కాల్పుల విరమణ విధివిధానాలను స్థూలంగా వివరించిన ట్రంప్ గాజాలో యుద్ధాన్ని నిలిపివేసేందుకు, బందీల విడుదలకు, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఎఅంతేకాదు ఈ ప్రతిపాదనలకు హమాస్ అంగీకరించని పక్షంలో ఆ గ్రూపును పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సంపూర్ణ సహకారం ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. గాజాలో శాంతి స్థాపనే ఈ ప్రణాళిక లక్ష్యమని నెతన్యాహు తెలిపారు. హమాస్ తన ఆయుధాలను పూర్తిగా వదిలిపెట్టాలని, గాజాలో శాంతియుత ప్రభుత్వం ఏర్పడాలని ఆయన చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. తమకు ఇంకా ముసాయిదా అందలేదని తెలిపిన హమాస్ ఆయుధాలు విడిచిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో కాల్పుల విరమణ, బందీలను 72 గంటల్లో హమాస్ విడుదల చేయడం, హమాస్ నిరాయుధీకరణ, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు దశలవారీగా ఉపసంహరణ, ట్రంప్ సారథ్యంలో గాజాలో ఆపద్ధర్మ ప్రభుత్వం వంటివి ఉన్నాయి. తన 20 సూత్రాల శాంతి ప్రతిపాదనపై స్పందించేందుకు హమాస్‌కు మూడు, నాలుగు రోజుల వ్యవధి మాత్రమే ఉందని ట్రంప్ తెలిపారు. మిగిలిన అన్ని పక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయని, హమాస్ సంతకం చేయకపోతే దాని కథ విషాదాంతం అవుతుందని హెచ్చరించారు.

# పండగవేళ అందంగా కనిపించాలంటే..

## టమాటాతో ఇలా స్క్రబ్ చేసి చూడండి..మెరిసిపోతారంతే..!



టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా.. కేవలం కూరగాయ మాత్రమే కాదు..ఆరోగ్యంతో పాటు అందాన్ని కూడా రెట్టింపు చేసే అద్భుత ఔషధం. చర్మ సౌందర్యాన్ని పెంచడంలో టమాటా దివ్యౌషధంగా పనిచేస్తుంది. టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా, అరటిపండుతో స్క్రబ్ చేసుకోవచ్చు. టమాటా, అరటిపండు రెండిటినీ గుజ్జులా మిక్స్ చేసి ముఖాన్ని బాగా స్క్రబ్ చేసుకోవాలి. దీనితో చర్మం మృదువుగా మారుతుంది. అరటిపండులో ఉన్న పొటాషియం, విటమిన్స్ చర్మానికి బాగా అందుతాయి. మరో విధానంలో టమాటా, తేనె కలిపి ముఖాన్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ఇందులో కాస్త కోకో పౌడర్ కూడా కలపాలి. దీంతో మన చర్మంపై ఉంటే డెడ్ స్కిన్ సెల్స్ కూడా తొలగిపోయి ముఖానికి పునరుజ్జీవనం అందిస్తుంది. తేనే ముఖానికి నేచురల్‌గా గ్లాసీ స్కిన్ అందిస్తుంది. ఎమూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తివంతమైన పండు.. 60ఏళ్లు దాటినా ఇక టమాటాతో అద్భుతమైన ఫేస్‌ప్యాక్ కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం 1 టమోటా, 1 టీస్పూన్ తేనె, 1 చిటికెడు పసుపు, 1 టీస్పూన్ నిమ్మరసం తీసుకోవాలి. ఇందుకోసం ముందుగా తాజా టమోటాను బాగా కడిగి తొక్క తీసేసుకోవాలి. . ఇప్పుడు దాన్ని గుజ్జును వేరు చేసి మెత్తగా పేస్ట్‌లాగా చేసుకుని అందులో ఒక టీస్పూన్ తేనె, చిటికెడు పసుపు కలుపుకోవాలి. తేనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది, పసుపు సహజ యాంటీ బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇక ఒకవేళ మీ చర్మం జిడ్డుగా ఉంటే నిమ్మరసం కూడా కలుపుకోండి. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని నుదిటిపై, బుగ్గలపై బాగా అప్లై చేయండి. కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త తీసుకోండి. ఇలా 20 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మానికి గులాబీ రంగు వస్తుంది. టమాటలో సహజ ఆమ్లాలు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మపు రంగును కాంతివంతం చేస్తాయి, మెరిసేలా చేస్తాయి. ఇది చర్మానికి గులాబీ రంగును ఇస్తాయి.

## మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్స్ ఉన్నాయా..? మీకో అదిరిపోయే గుడ్‌న్యూస్!




మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్స్ ఉన్నాయా? వాటిని క్లీయర్ చేసేందుకు డబ్బులు ఉండటం లేదా? అలాంటి వాహనదారులకు ఓ గుడ్‌న్యూస్ ఉంది. మీ వాహనంపై ఎన్ని చలాన్స్ ఉన్నా వాటికి పూర్తి తగ్గించుకునేందుకు అవకాశం ఉంది. ఈ అవకాశం మళ్లీ మళ్లీ రాదు.. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి న్యాయ వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు నేషనల్ లోక్ అదాలత్ 2026 నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక కోర్టుల్లో సాధారణ కోర్టులలో నెలల తరబడి సాగాల్సిన కేసులను పరస్పర ఒప్పందం ద్వారా తక్కువ సమయంలో పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. చాలా రాష్ట్రాల్లో మార్చి 14, 2026న లోక్ అదాలత్ నిర్వహించనుండగా, ఢిల్లీలో మాత్రం ఈ కార్యక్రమం మార్చి 22, 2026న జరగనుంది.

**నేషనల్ లోక్ అదాలత్ అంటే ఏమిటి?**

దేశవ్యాప్తంగా లీగల్ సర్వీసెస్ అథారిటీల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక న్యాయ వేదిక.

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర ఒప్పందం ద్వారా త్వరగా పరిష్కరించేందుకు ఇది ఏర్పాటు చేస్తారు.

సాధారణ కోర్టు ప్రక్రియ కంటే వేగంగా, తక్కువ ఖర్చుతో కేసులు ముగిసే అవకాశం ఉంటుంది.

LPG Gas: మీరు సిలిండర్ బుక్ చేసినా ఇంకా రాలేదా? నో టెన్షన్.. ఈ నంబర్లకు కాల్ చేస్తే వెంటనే వచ్చేస్తుంది!

**లోక్ అదాలత్‌లో పరిష్కరించే కేసులు:**

లోక్ అదాలత్‌లో ప్రధానంగా ఈ కేసులు పరిష్కరిస్తారు.

# జస్ట్.. 5 నిమిషాల ఛార్జ్‌తో 800 కిలోమీటర్ల మైలేజ్.. ఈ కారు ఫీచర్స్ తెలిస్తే నోరెళ్లబెడతారు..




ఎలక్ట్రిక్ వాహనం అంటే ఛార్జింగ్ కావడానికి గంటల సమయం పడుతుందని అనుకుంటున్నారా..? అయితే ఇది మీ కోసమే.. చైనా ఈవీ దిగ్గజం బీవైడీ, ప్రపంచం నివ్వెరపోయే సాంకేతికతతో ముందుకు వచ్చింది. కేవలం ఐదు నిమిషాల ఛార్జింగ్‌తో వందల కిలోమీటర్లు ప్రయాణించేసరికొత్త డెంజా 9 మార్కెట్లోకి వస్తోంది. పెట్రోల్ కొట్టించినంత వేగంగా బ్యాటరీ నిండిపోయే ఈ అద్భుతం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో ఎలక్ట్రిక్ వాహనాలు వాడేవారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతుంది. అయితే ఎలక్ట్రిక్ అనగానే అందరికీ గుర్తొచ్చే ప్రధాన సమస్య ఛార్జింగ్ సమయం. ఈ అడ్డంకిని అధిగమిస్తూ చైనాకు చెందిన ప్రముఖ ఈవీ దిగ్గజం బీవైడీ ఒక సంచలన ప్రకటన చేసింది. తన ప్రీమియం సబ్-బ్రాండ్ అయిన డెంజా నుంచి రాబోతున్న 9 +ం మోడల్‌తో ఛార్జింగ్ వేగంలో కొత్త చరిత్ర సృష్టించబోతోంది. వచ్చే నెలలో ఐరోపా మార్కెట్లో ఈ కారును విడుదల చేసేందుకు సంస్థ సర్వం సిద్ధం చేసింది.

**మెరుపు వేగంతో ఫ్లాష్ ఛార్జింగ్**

సాధారణంగా ఈవీ బ్యాటరీ ఛార్జ్ అవ్వడానికి గంటల సమయం పడుతుంది. కానీ డెంజా 9 లో ప్రవేశపెట్టిన సరికొత్త ఫ్లాష్ ఛార్జింగ్ సాంకేతికతతో కేవలం 5 నిమిషాల్లోనే 10శాతం నుండి 70శాతం వరకు బ్యాటరీని నింపవచ్చు. ఇది పెట్రోల్ బంకులో ఇంధనం నింపే సమయంతో దాదాపు సమానం. అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితుల్లోనూ ఈ కారు అద్భుత పనితీరు కనబరుస్తుంది. 30 డిగ్రీల సెల్సియస్ వంటి గడ్డకట్టే చలిలో కూడా కేవలం 12 నిమిషాల్లో 20శాతం నుండి 97శాతం వరకు ఛార్జింగ్ పూర్తవుతుందని సంస్థ వెల్లడించింది.

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే 800 కిలోమీటర్లు**

ఈ కారు కేవలం ఛార్జింగ్ వేగంలోనే కాదు, ప్రయాణ దూరంలోనూ రికార్డులు సృష్టిస్తోంది. పూర్తి స్థాయిలో ఛార్జింగ్ చేస్తే సుమారు 800 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఈ కారులో మూడు మోటార్ల వ్యవస్థను ఉపయోగించారు. ఇది దాదాపు 1,000 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని అందిస్తూ కారును అత్యంత వేగంగా అంటే 100 ఎజజూష్ట కేవలం 3 సెకన్లలోనే అందుకుంటుంది.

**ఐరోపా మార్కెట్ లక్ష్యంగా..**

ప్రస్తుతం చైనాలో మంచి గుర్తింపు పొందిన డెంజా బ్రాండ్‌ను, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ముఖ్యంగా ఐరోపాలోని లగ్జరీ కార్ల మార్కెట్లోకి బీవైడీ తీసుకెళ్తోంది. పోర్షే టైకాన్ వంటి లగ్జరీ స్పోర్ట్స్ కార్లకు ఇది గట్టి పోటీనిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కారు ధర మరియు పూర్తి ఫీచర్లను వచ్చే నెలలో జరిగే లాంచ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించనున్నారు.

**ముఖ్య విశేషాలు:**

మోడల్: డెంజా Z9 GT (Denza Z9 GT)

టెక్నాలజీ: 800V హై-వోల్టేజ్ ప్లాట్‌ఫామ్ & ఫ్లాష్ ఛార్జింగ్.

రేంజ్: 800 కి.మీ.

ప్రత్యేకత: మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద కూడా వేగవంతమైన ఛార్జింగ్.

## ఇదేంది మావా ఇంత తక్కువనా.. కేవలం రోజుకు రూ.6కే 365 రోజుల వ్యాలిడిటీ.. అన్ని బెనిఫిట్స్!




మీరు ఎయిర్‌టెల్ సిమ్ వాడుతారా? అయితే మీకో గుడ్‌న్యూస్ ఉంది. ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్‌ను తీసుకువచ్చింది. అది కూడా చాలా చౌకైన ప్లాన్. కేవలం రోజుకు 6 రూపాయలతోనే ఏడాది పాటు వ్యాలిడిటీ అందిస్తోంది. ఇందులో డేటా, కాల్స్, ఎస్ఎంఎస్‌లు అన్ని ఉన్నాయి.. మీరు మీ మొబైల్‌ను తరచుగా రీఛార్జ్ చేసుకోవడంలో అలసిపోతే మీకు ఒక శుభవార్త ఉంది. ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు 365 రోజులు (ఒక సంవత్సరం) చెల్లుబాటుతో ఒక ప్లాన్‌ను అందిస్తుంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ప్లాన్ ధర రూ.2,500 కంటే తక్కువ. ఇది గొప్ప బడ్జెట్ ప్లాన్‌గా నిలిచింది. వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఎస్ఎంఎస్, డేటా ప్రయోజనాలను పొందుతారు. ఎయిర్‌టెల్ అందించే చౌకైన రెండు ఏడాది పాటు వ్యాలిడిటీ అందించే ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం.

**రూ.2,249 ప్లాన్:**

ఎయిర్‌టెల్ రూ.2,249 ప్రీపెయిడ్ ప్లాన్ తక్కువ ధరకు ఎక్కువ చెల్లుబాటు కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించింది. ఈ ప్లాన్ పూర్తి 365 రోజుల సర్వీస్ చెల్లుబాటును అందిస్తుంది. అదనంగా ఇది అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. అంటే మీరు ఏడాది పొడవునా ఏ నెట్‌వర్క్‌కైనా ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా కాల్స్ చేయవచ్చు. అదనంగా ఈ ప్లాన్ మొత్తం 30+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఈ డేటా ఏడాది పొడవునా చెల్లుతుంది. వినియోగదారులు అవసరమైనప్పుడు దీన్ని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఇది మొత్తం 3,600 ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తుంది. మీరు ఈ ప్లాన్ రోజువారీ ఖర్చును లెక్కిస్తే, దీనికి రోజుకు రూ.6 ఖర్చవుతుంది.

**ఈ ప్లాన్‌తో అదనపు ప్రయోజనాలు:**

ఈ వార్షిక ప్లాన్ తో ఎయిర్ టెల్ అదనపు డిజిటల్ ప్రయోజనాలను కూడా అందిస్తుంది. వినియోగదారులు ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ప్లే యాక్సెస్ పొందుతారు. ఇది వివిధ రకాల వినోద కంటెంట్ ను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. అదనంగా ఈ ప్లాన్ లో అడోబ్ ఎక్స్ ప్రెస్ ప్రీమియం సబ్ స్క్రిప్షన్ కూడా ఉంటుంది. దీని ధర సుమారు రూ.4,000 ఉంటుందని అంచనా. ఇది వినియోగదారులు ఫోటో ఎడిటింగ్, డిజైనింగ్ వంటి పనులను నిర్వహించడానికి అనుమతిస్తుంది.

**సరసమైన వార్షిక ప్లాన్ రూ.1849:**

ఎయిర్‌టెల్ రూ.1849 ధరకు వార్షిక ప్లాన్‌ను అందిస్తుంది. ఇది రూ. 2249 ప్లాన్ కంటే చౌకైనది. ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటు, అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తుంది. ఇది మొత్తం 3600 ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తుంది. అయితే ఈ ప్లాన్ డేటాను అందించదు. అందుకే ఇది కాలింగ్ ప్రయోజనాలకు మాత్రమే సరిపోతుంది. ఈ ప్లాన్‌లో అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంటుంది.

## మరికొన్ని రోజుల్లో అకౌంట్లోకి డబ్బులు.. రైతు భరోసా పథకానికి ఇలా దరఖాస్తు చేసుకోండి!




రైతులకు పంటల సాగు సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతీయేటా రెండు విడతల్లో ఎకరాకు రూ.6వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, రబీ సీజన్‌కు సంబంధించి.. తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి రైతు భరోసా నిధులను త్వరలోనే విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈనెలాఖరులోగా రైతుల అకౌంట్లో రైతుభరోసా డబ్బులు జమ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రైతులకు పంటల సాగు సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతీయేటా రెండు విడతల్లో ఎకరాకు రూ.6వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, రబీ సీజన్‌కు సంబంధించి జనవరిలో రైతు భరోసా నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ఎన్నికల కారణంగా ఆలస్యమవుతోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని తెలిపిన విషయం తెలిసిందే. ఈ నెలాఖరులోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే ముందుగా రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**ఈ పథకానికి అర్హులు ఎవరెవరు?**

ఈ రైతు భరోసా పథకానికి అందరు అర్హులు కారు. ఈ పథకం ప్రయోజనం పొందాలంటే తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతు అయి ఉండాలి. అలాగే రైతు కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. అలాగే ఈ పథకం సాయం పొందాలంటే భూమి దరఖాస్తుదారుడి పేరు మీద ఉండాలి. అది కూడా వ్యవసాయానికి అనుకూలమైన భూమి ఉండాలి. ఆ భూమి దరణి పోర్టల్‌లో తప్పకుండా నమోదై ఉండాలి.

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా పడిపోతున్న కోడిగుడ్డు ధర.. డజన్ ఎంతో తెలుసా?




యుద్ధం కారణంగా భారతదేశం నుండి గల్ఫ్ దేశాలకు గుడ్ల ఎగుమతులు ఆగిపోయాయి. ఫలితంగా ధరలు గణనీయంగా తగ్గాయి. జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ (NECC) అందించిన డేటా ప్రకారం, గత కొన్ని వారాలలో తెలుగు రాష్ట్రాలతో సహా చాలా రాష్ట్రాల్లో గుడ్ల ధరల.. పశ్చిమాసియాలో యుద్ధం పరోక్ష ప్రభావం దేశంలోని వివిధ రంగాలపై కనిపిస్తోంది. గ్యాస్ ధరల నుండి ఆటో ఛార్జీల వరకు ప్రతిదీ జేబులపై భారం పడుతోంది. అయితే, గుడ్డు ధరల విషయానికి వస్తే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో గుడ్డు ధరలు సగానికి తగ్గాయి. పెద్ద వ్యాపారులు తీవ్రంగా దెబ్బతిన్నారు. గత కొన్ని రోజులుగా గుడ్డు ధరలు సగానికి తగ్గుతున్నాయి. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో ఖచ్చితంగా తెలియదు. ఫలితంగా గుడ్డు మార్కెట్లో అనిశ్చితి పెరుగుతోంది యుద్ధం కారణంగా భారతదేశం నుండి గల్ఫ్ దేశాలకు గుడ్ల ఎగుమతులు ఆగిపోయాయి. ఫలితంగా ధరలు గణనీయంగా తగ్గాయి. జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ (చీజుజజ) అందించిన డేటా ప్రకారం, గత కొన్ని వారాలలో తెలుగు రాష్ట్రాలతో సహా చాలా రాష్ట్రాల్లో గుడ్ల ధరలు భారీగా తగ్గాయి. గతంలో గుడ్డు ధర రూ. 7.06 ఉండగా, కేవలం ఒక వారంలోనే రూ. 4.20కి తగ్గింది. అంటే దాదాపు సగానికి సగం తగ్గిపోయింది ధర. పలు రాష్ట్రాల్లో ప్రతిరోజూ మిలియన్లకొద్ది గుడ్లు ఉత్పత్తి అవుతాయి. అత్యధికంగా హోస్పేటలో గుడ్లు ఉత్పత్తి అవుతాయి. అయితే గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేస్తున్న గుడ్ల కంటైనర్ యుద్ధం కారణంగా వెనక్కి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమిళనాడు, కర్ణాటకల నుంచి గల్ఫ్ దేశాలకు ప్రతి రోజు పెద్ద మొత్తంలో గుడ్లు ఎగుమతి అవుతాయి. దాదాపు 100 మిలియన్లకుపైగా గుడ్లు ఎగుమతి అవుతాయి. అయితే, ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ఆ ఎగుమతి పూర్తిగా ఆగిపోయింది. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ ప్రారంభం కావడంతో గుడ్ల వినియోగం కూడా తగ్గింది. తక్కువ వినియోగం, అధిక ఉత్పత్తి ధరల తగ్గుదలకు దారితీసింది. ధరలు తగ్గినప్పటికీ, గుడ్ల ఉత్పత్తి కొనసాగుతోంది. ఇది నిల్వలకు దారితీస్తుంది. ఉత్పత్తిదారులు అదనపు గుడ్లను కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేస్తున్నారు. అక్కడ వాటిని మూడు నెలల వరకు నిల్వ చేయవచ్చు.

**ఏపీ, తెలంగాణలో ఇదే పరిస్థితి:**

ఇక ఏపీ, తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి. రెండు నెలల క్రితం రూ.8 ఉన్న గుడ్డు ధర ఇప్పుడు సగానికి తగ్గింది. రాష్ట్రం ప్రతిరోజూ దాదాపు 35 మిలియన్ గుడ్లను ఉత్పత్తి చేస్తుంది. రాష్ట్ర వార్షిక గుడ్ల ఉత్పత్తి దాదాపు రూ.18,600 కోట్లు. ఇది భారతదేశంలో మూడవ స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో గుడ్ల ధర సాధారణంగా ఏడాది పొడవునా రూ.5 నుండి 6 వరకు ఉంటుంది. కొన్నిసార్లు రూ.7 కంటే ఎక్కువగా ఉంటుంది. అయితే మార్కెట్ ధర ఇప్పుడు రూ.3.50 నుండి 3.80 వరకు తగ్గింది. ఫలితంగా గుడ్డుకు దాదాపు రూ.1.50 నష్టం వాటిల్లింది. అయితే హైదరాబాద్‌లో ప్రస్తుతం డజన్ గుడ్ల ధర రూ.50 వరకు ఉంది. ఇక ఏ పీలో కూడా ఇదే ధర కొనసాగుతోంది.

## కియా నుంచి ఆటోమేటిక్ వేరియంట్.. ధర కేవలం రూ.10 లక్షలలోపే..!




2026 ఖఋ ూశీఅవ: ఈ కారు అతిపెద్ద హైలైట్ ఏమిటంటే ఇది 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జత చేసిన 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ వేరియంట్ ధరలు రూ.9.77 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతాయి. 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో.. 2026 ఖఋ ూశీఅవ: కియా ఇండియా 2026 మోడల్ సంవత్సరపు కియా సోనెట్‌ను అప్‌డేట్ చేసింది. దాని మొత్తం శ్రేణిలో ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ల లభ్యతను విస్తరించింది. ఈ అప్‌డేట్‌తో కాంపాక్ట్ ూఖఙ ఇప్పుడు డీజిల్ ఆటోమేటిక్, టర్బో పెట్రోల్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ ఆప్షన్‌లలో అందుబాటులో ఉంది. దీని ధర రూ.10 లక్షల (ఎక్స్-షోరూమ్) కంటే తక్కువ. దీని వల్ల ఈ విభాగంలో కస్టమర్‌లు ఆటోమేటిక్ కారును కొనుగోలు చేయడం సులభతరం అయింది.

**2026 కియా సోనెట్ ఏఎంటి ధర:**

ఈ కారు అతిపెద్ద హైలైట్ ఏమిటంటే ఇది 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జత చేసిన 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ వేరియంట్ ధరలు రూ.9.77 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతాయి. 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయబడిన 1.0-లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ రూ.9.89 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. డీజిల్ ఆటోమేటిక్స్ లభ్యతను కంపెనీ మరింత విస్తరించింది. వాటిని HTE (O), HTK (O), HTK+, HTK+ (O) ఎంపికలలో అందిస్తోంది. టర్బో-పెట్రోల్ ణజు ఇప్పుడు HTK (O), HTK+ (O) గ్రేడ్‌లలో అందుబాటులో ఉంది. ఈ సమగ్ర శ్రేణి కొనుగోలుదారులు వేర్వేరు ధరల వద్ద ఆటోమేటిక్ వేరియంట్‌లను ఎంచుకోవడానికి అనుమతిస్తుంది. పట్టణ డ్రైవింగ్ పరిస్థితులు నిరంతరం మారుతున్నందున ఆటోమేటిక్ ఎంపికల సంఖ్యను విస్తరించాలనే నిర్ణయం వచ్చింది. ఇది వినియోగదారులను మాన్యువల్ గేర్‌బాక్స్‌లను వదిలి రోజువారీ ఉపయోగంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందించే ట్రాన్స్‌మిషన్‌లను ఎంచుకోవడానికి ప్రేరేపిస్తోంది. మాన్యువల్ గేర్ షిఫ్టింగ్ శ్రమ లేకుండా తక్కువ-ముగింపు టార్క్, మెరుగైన హైవే మైలేజీని కోరుకునే కస్టమర్లలో డీజిల్-ఆటోమేటిక్ కలయిక బాగా ప్రాచుర్యం పొందుతోంది. కియా సోనెట్ 2020లో భారత మార్కెట్లో ప్రారంభించినప్పటి నుండి కంపెనీకి ప్రసిద్ధ వాహనంగా ఉంది. ఈ ూఖఙ ఇటీవల దేశంలో ఐదు లక్షల యూనిట్ల అమ్మకాల మార్కును దాటింది.

# ఫ్యామిలీతో కలిసి అస్సలు చూడలేం రా బాబూ.. 8 ఏళ్ల క్రితం అట్టర్ ఫ్లాప్.. ఇప్పుడు ఓటీటీలో ట్రెండింగ్..




8 సంవత్సరాల క్రితం విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్ అయ్యింది. ×వీణఎ రేటింగ్ 2.2. చాలా బోల్డ్ సన్నివేశాలు ఉన్నాయి. ఇది ఇప్పుడు ఓటీటీలో ట్రెండింగ్?లో ఉంది. ప్రస్తుతం ఈ మూవీకి విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. అంతేకాదండోయ్.. ఫ్యామిలీతో కలిసి ఈ సినిమాను అస్సలు చూడలేం. గత కొన్ని సంవత్సరాలుగా ప్రేక్షకుల విషయంలో భారీ మార్పు వచ్చింది. గతంలో కొన్ని సినిమాల విజయం లేదా వైఫల్యం బాక్సాఫీస్ వద్ద మాత్రమే నిర్ణయించబడేది, కానీ ఇప్పుడు ఓటీటీ ప్లాట్?ఫారమ్?లు చాలా ఫ్లాప్ చిత్రాలకు రెండవ జీవితాన్ని ఇస్తున్నాయి. అంటే.. అప్పట్లో థియేటర్లలో అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాలు.. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతున్నాయి. రోజు రోజుకీ అడియన్స్ సినిమాలు చూసే విధానం మారుతుంది. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ సినిమా దాదాపు 8 సంవత్సరాల క్రితం విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలై చివరకు అట్టర్ ఫ్లాప్ అయ్యింది. కానీ ఇప్పుడు అదే సినిమా ఓటీటీలో తెగ దూసుకుపోతుంది. ఆ మూవీ పేరు దీూ పాస్ 2. 2017లో విడుదలైన ఈ మూవీ పరాజయం పాలైంది. కానీ అది ఇప్పుడు ఓటీటీలో ట్రెండింగ్?లో ఉంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కేవలం 99 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఈ సినిమా బడ్జెట్ దాదాపు 5 కోట్లు. ఈ సినిమాలో చాలా బోల్డ్ సన్నివేశాలు ఉన్నప్పటికీ, ఈ సినిమా పరాజయం పాలైంది. ఈ సినిమా ×వీణఎ రేటింగ్ 2.2. పొందింది. ఇందులో కృతికా సచ్?దేవా, సతీష్ సారథి సషో, సంఘమిత్ర హితైషి , ఇంద్రానిల్ సేన్?గుప్తా ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా కథ సున్నితమైనదే అయినప్పటికీ, విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుండి పెద్దగా స్పందన రాలేదు. థియేటర్లలో భారీ డిజాస్టర్?గా నిలిచిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో సంచలనం సృష్టిస్తోంది. 'దీూ పాస్ 2' ఇటీవల జియో హాట్?స్టార్?లో విడుదలైంది. ప్రస్తుతం చిత్రానికి విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. అలాగే ప్రస్తుతం టాప్ 10 ట్రెండింగ్ జాబితాలో 7వ స్థానంలో ఉంది.

# వరుస హత్యలతో ఊరు వల్లకాడు.. ఓటీటీలో కాంతార, శంభాల లాంటి సినిమా.. అద్దిరిపోయే ట్విస్టులు



ఆ మధ్యన వచ్చిన కాంతార, కాంతార ఛాప్టర్ 1, శంభాల సినిమాలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పుడు అలాంటి ఒక మూవీనే ఓటీటీలో ట్రెండ్ అవుతోంది. జానపద కథల నేపథ్యానికి హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ జోడించి ఈ మూవీని రూపొందించారు. అయినా, ఓటీటీలైనా ఇప్పుడు డివోషనల్ అండ్ హారర్ మూవీస్ దే హవా. ఆ మధ్యన వచ్చిన కాంతారా సిరీస్ సినిమాలు కానీ , ఇటీవల తెలుగులో వచ్చిన శంభాల సినిమా ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల వచ్చిన శంభాల సినిమాలోని . గ్రామీణ నేపథ్యం, దట్టమైన అడవులతో కూడిన విజువల్స్ ఓటీటీ ఆడియెన్స్ కు మంచి థ్రిల్లింగ్ అందించాయి. ఇప్పుడు అలాంటి ఓ హారర్ థ్రిల్లర్ సినిమానే ఓటీటీలో ఉంది. ఈ సినిమా గతేడాది థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ మూవీ ఆడియెన్స్ కు మంచి థ్రిల్ అందించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కర్ణాటకలోని కొల్లూరు అనే ఒక గ్రామం చుట్టూ ఈ మూవీ తిరుగుతుంది. అక్కడ ఏటా 'కోన' అనే పేరిట ఒక ఆచారం జరుగుతుంటుంది. ఈ ఆచారంలో భాగంగా అక్కడి ప్రజలు ఒక దున్నపోతును బలి ఇస్తుంటారు. గ్రామంలో దుష్టశక్తులు ప్రవేశించకుండా ఉండేందుకు ఏటా కచ్చితంగా ఇలా దున్నపోతును బలి ఇవ్వాలని ఆ గ్రామస్తులు గట్టిగా నమ్ముతుంటారు. అయితే ఒకానొక సందర్భంలో ఊరిలో ఈ కోన ఆచారం ఆగిపోతుంది. దీంతో గ్రామంలో భయంకరమైన సంఘటనలు జరుగుతాయి. వరుస హత్యలు గ్రామాన్ని అతలాకుతలం చేస్తాయి. మరి ఈ హత్యలు ఆగాయా? లేదా? అసలు ఈ హత్యలకు కారణమేంటి? ఎవరు చేస్తున్నారు? అన్నప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు అంతర్లీనంగా కామెడీ కూడా ఉండే ఈ సూపర్ హిట్ సినిమా పేరు కోన. ఇదొక కన్నడ సినిమా. హరి కృష్ణ తెరకెక్కించిన ఈ మూవీలో కోమల్ కుమార్, తనీషా కుప్పండ, నమ్రత గౌడ మరియు విజయ్ చెందూర్ ప్రధాన పాత్రలు పోషించారు. గతేడాది అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఇటీవలే ఓటీటీ స్ట్రీమింగ్ కు వచ్చింది. ప్రస్తుతం ఈ మూవీ జీ5తో పాటు ూఅతీవశ్రీ శ్‌తీముఎౌశ్రీఖుఎ ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో అందుబాటులో ఉంది. తెలుగు వెర్షన్ లేదు కానీ ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో మూవీని ఎంజాయ్ చేయవచ్చు. మంచి హారర్ థ్రిల్లర్ మూవీ చూడాలనుకునేవారికి కోన సినిమా ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.



# మెగాస్టార్ 'మన శంకర వరప్రసాద్ గారు' రూ.350 కోట్ల జర్నీ చూశారా? వీడియో అద్దిరిపోయిందంతే




మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్?లో వచ్చిన సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతికి రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది.ఈ మెగా మూవీ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 350 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ఆల్ టైమ్ ఇండస్ట్రీ రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొడుతోంది. రిలీజై సుమారు రెండు వారాలు గడుస్తున్నప్పటికీ ఈ మెగా మూవీకి భారీ కలెక్షన్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం (జనవరి 25) మన శంకరవరప్రసాద్ ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ సక్సెస్ సెలబ్రేషన్స్ పేరుతో సక్సెస్ మీట్ కూడా నిర్వహించింది చిత్ర బృందం. కాగా 'మన శంకర వరప్రసాద్? గారు' సినిమా ఫస్ట్ వీక్ లోనే రూ.292 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఆ తర్వాత మరో కలెక్షన్ పోస్టర్ రాలేదు. రీజనల్ సినిమాల్లో ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ అని చెప్పారు కానీ.. ఎన్ని కోట్లు కలెక్ట్ చేసిందనేది వెల్లడించలేదు. ఈ క్రమంలో 14 రోజుల కలెక్షన్స్ ను అధికారికంగా అనౌన్స్ చేసింది. 'మన శంకర వరప్రసాద్ గారు ప్రపంచ వ్యాప్తంగా రూ.350 కోట్లకు పైగా వసూళ్లు వచ్చినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోని కూడా రిలీజ్ చేసింది. ఇందులో సినిమా ప్రారంభం నుంచి థియేటర్లలో విడుదలై వరకు బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించడం వరకూ జరిగిన మధుర జ్ఞాపకాలను చూపించారు సుమారు 7 నిమిషాల 30 సెకండ్ల నిడివితో రూపొందించిన ఈ వీడియోలో టైటిల్ అనౌన్స్ మెంట్స్, ఫస్ట్ లుక్, నయనతార ప్రమోషన్స్, సాంగ్స్ లాంచ్ ఈవెంట్స్, ప్రెస్ మీట్స్, చిరంజీవి, వెంకటేష్ ల ప్రచారం.. ఇలా సినిమాకు సంబంధించిన స్పెషల్? మూమెంట్స్? ను పొందుపరిచారు. ఇక వీడియో చివర్లో ఈ సినిమా ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ రికార్డ్ క్రియేట్ చేసిందని పేర్కొంటూ రూ.350 కోట్ల కలెక్షన్ పోస్టర్ ను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్?టైన్?మెంట్స్ బ్యానర్?లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా మన శంకరవరప్రసాద్ గారు సినిమాను నిర్మించారు. చిరంజీవికి జోడిగా లేడీ సూపర్ స్టార్ నయనతార నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియో రోల్ లో అదరగొట్టగా క్యాథరీన్ థెరీసా, అభినవ్ గోమఠం, జరీనా వాహబ్, సచిన్ ఖేద్కర్, హర్షవర్ధన్ ఇలా చాలా మంది స్టార్స్ ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. ఇక భీమ్స్ అందించిన పాటలు మెగాభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి.

# రణబాలిగా విజయ్ దేవరకొండ.. గూస్ బంప్స్ తెప్పించేలా గ్లింప్స్.. అదిరిపోయింది..

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇటీవలే కింగ్డమ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన విజయ్.. ఇప్పుడు తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ విషయంలో బిజీగా ఉన్నారు. ఇప్పుడు రణబాలి సినిమాలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్ విడుదలైంది. ఇంతకీ ఈ సినిమా విషయాలు ఏంటో తెలుసుకుందామా. రౌడీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ గురించి తెలిసిందే. అర్జున్ రెడ్డి, గీత గోవిందం వంటి సూపర్ హిట్ చిత్రాలతో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత విభిన్న కంటెంట్ చిత్రాలతో అలరించారు. విజయ్ దేవరకొండ యాక్టింగ్, స్టైల్ మేనరిజంకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఇప్పుడు ఫ్యాన్స్ విజయ్ దేవరకొండకు హిట్టిచ్చే మూవీ కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా రెండు సినిమాలతో అడియన్స్ ముందుకు రాబోతున్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తోన్న లేటేస్ట్ మూవీ రణబాలి. డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇన్నాళ్లు వీడీ 14 వర్కింగ్ టైటిల్ తో రూపొందించగా.. ఇప్పుడు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమాకు రణబాలి పేరును ఫిక్స్ చేశారు. టైటిల్ రివీల్ చేస్తూ ఓ కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. 1878లో జరిగిన కథను ఇందులో చూపించనున్నారు. బ్రిటిష్ వారు భారతీయులను ఎంతగా చిత్రహింసలు పెట్టారు.. కనీసం భోజనం లేకుండా ఎలా దోచుకున్నారు అనేది ఇందులో చూపించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు జరిగిన చీకటి రహస్యాలను.. చరిత్రలో లేని రహస్యాలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో రణబాలిగా విజయ్.. జయమ్మగా రష్మిక మందన్నా కనిపించనున్నారు. ఇప్పుడు గ్లింప్స్ లో చివరగా గుర్రంపై స్వారీ చేస్తూ ఓ బ్రిటీష్ అధికారిని లాక్కుంటూ విజయ్ రైలు పట్టాలపై నుంచి విజయ్ ఎంట్రీ ఇచ్చిన తీరు మాత్రం వేరేలెవల్. మొత్తానికి ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటవిశ్వరూపం చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 11న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# ఆ సినిమా తర్వాతే నా లైఫ్ మారిపోయింది.. ఎక్కువ పారితోషికం వచ్చింది.. ఆఫర్స్ క్యూ కట్టాయి.. నటుడు అజయ్



టాలీవుడ్ ఇండస్ట్రీలో విలన్ గా, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అజయ్. కొన్నాళ్లపాటు విలన్ పాత్రలతో భయపెట్టిన అజయ్.. ఆ తర్వాత తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్వించాడు. ప్రస్తుతం వరుస సినిమా అవకాశాలతో బిజీగా ఉంటున్నారు. ఇటీవల తన సినీప్రయాణంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. టాలీవుడ్ నటుడు అజయ్ గురించి ప్రత్యేకంగా పరిచయం చెప్పక్కర్లేదు. తెలుగు సినిమాల్లో నటుడిగా, విలన్ గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అటు భయంకరమైన విలన్ గా నటిస్తూనే.. ఇటు తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటున్నారు. అయితే మాస్ మహరాజా రవితేజ నటించిన విక్రమార్కుడు సినిమా తన జీవితాన్ని మార్చేసిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. విక్రమార్కుడు సినిమా భారీ విజయం సాధించిన తర్వాత తనకు మరిన్ని అవకాశాలు వచ్చాయని అన్నారు. ఆ మూవీ విడుదలైన తర్వాత తనకు నాలుగైదేళ్లు భారీగానే పారితోషికాలు ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. బయటి ఉద్యోగాలతో పోలిస్తే సినీరంగంలో విజయం సాధిస్తే రాత్రికి రాత్రే భారీగా సంపాదించవచ్చని తాను భావించానని అన్నారు. సినీరంగంలో నిలదొక్కుకోవాలంటే సహనం, ఓపిక అవసరమని అన్నారు. మొదటి పదేళ్లు ఎలాంటి ఫలితాలు కనిపించకపోవచ్చని.. కానీ విజయం సాధించే శాతం చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. బయట ఉన్నవాళ్లకు కోట్ల పారితోషికాలు ఎక్కువగా అనిపించినా.. సినిమా కోసం పడే కష్టాలు, పోరాటాలు, సహనం, ఎదురుచూపులు, అలాగే విఫలమైతే ఎదురయ్యే పరిస్థితులు వారికి కనిపించవని అజయ్ అన్నారు. తన కెరీర్ మలుపు తిప్పిన సినిమా విక్రమార్కుడు అని.. ఆ మూవీ తనకు పేరు తెచ్చిపెట్టిందని అన్నారు. ఆ సినిమా తర్వాత తనకు దాదాపు పది నుంచి

# క్లైమాక్స్ చెప్పగానే నవ్వేశారు కట్ చేస్తే సినిమా బ్లాక్ బస్టర్ హిట్ డైరెక్టర్ కామెంట్స్

సాధారణంగా ఒక్కో సినిమా క్లైమాక్స్ ఒక్కోలా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో క్లైమాక్స్ మీదనే సినిమా రిజల్ట్ ఆధారపడి ఉంటుంది. ఎమోషనల్ సీన్స్ తో సినిమా పూర్తి కావడం.. లేదా సంతోష క్షణాలతో ఎండ్ కావడం చేస్తుంటాం. కానీ ఒక సినిమా క్లైమాక్స్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. అయినా ఆ మూవీ మాత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. టాలీవుడ్ చిత్రపరిశ్రమలో ఎన్నో ప్రేమకథలు సక్సెస్ అయ్యాయి. అలాగే థియేటర్లలో మరెన్నో బ్రేకప్ స్టోరీలు ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. కానీ ఓ సినిమా క్లైమాక్స్ మాత్రం ప్రేక్షకులను గుక్కపెట్టి ఏడ్చేలా చేసింది. తాము ఎంతో ఇష్టపడే హీరో మరణించే సీన్ చూసి ప్రతి ఒక్కరి గుండె తరుక్కుపోయింది. అయినప్పటికీ సినిమా మాత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఆ మూవీ పేరు ప్రియసి రావే. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ సమయంలో డైరెక్టర్ చంద్ర మహేష్ తీవ్ర ఒత్తిడిని, సవాళ్లను ఎదుర్కొన్నట్లు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సినిమా ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ క్లైమాక్స్ మాత్రం తనను తీవ్రంగా వేధించిందని అన్నారు. నిర్మాత రామానాయకుడికి ఈ మూవీ కథ చెప్పినప్పుడు చాలా నచ్చిందని.. ముఖ్యంగా ప్రతీ ఒక్కరికి క్లైమాక్స్ గురించే వివరించేవారని అన్నారు. కానీ ప్రముఖ డాక్టర్ రాజు కథ విని.. క్లైమాక్స్ విషయంలో అభ్యంతరం చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు. ఎవడో ట్రైన్ కింద చచ్చిపోతే వాడి హార్ట్ ఆపరేషన్ ఎలా చేస్తారయ్యా ? హార్ట్ ఆపరేషన్ కు కొన్ని ఫండమెంటల్స్ ఉంటాయి. బ్లడ్ గ్రూప్ ఉండాలి అంటూ వృత్తిపరమైన డౌట్స్ ఎత్తిచూపారని అన్నారు. తర్వాత రెండు రోజులుకు ఆర్.బీ. చౌదరి.. రామానాయుడిని కలవడానికి వచ్చారని.. కథ చెప్పగానే బాగుంది.. కానీ క్లైమాక్స్ మార్చాలని సలహా ఇచ్చారని అన్నారు. అప్పటికే శ్రీకాంత్ వరుస ఫ్లాపులలో ఉన్నారని.. అతడు చనిపోతే ప్రేక్షకులు పట్టించుకోరని.. వెంకటేశ్ లాంటి హీరో నాలుక కోసుకుంటేనే జనం పట్టించుకోలేదని.. శ్రీకాంత్ గుండె ఆపరేషన్ గురించి ఆలోచించరని ఆయన అన్నారు. దీంతో రామానాయుడు ఆలోచించి.. మహేష్ మనం అనుకున్న క్లైమాక్స్ కరెక్ట్ కాదు.. అందరూ నెగిటివ్ అంటున్నారు అని అన్నారు. వెంటనే నేను క్లైమాక్స్ వదులుకోవడానికి ఇష్టపడలేదు. శ్రీకాంత్ చనిపోవద్దు.. మార్చాలి కాదా.. సరే ఆలోచిస్తాను అని చెప్పారు. కానీ నాకు ఏ ఆలోచన రాలేదు. వెంటనే రామానాయుడు కాళ్ల మీద పిడ.. ఈ సినిమా నచ్చిందని అన్నారు. క్లైమాక్స్ మార్చమన్నారు. కానీ దానికి మించిన క్లైమాక్స్ నాకు రావడం లేదని చెప్పాను. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అన్నాను. మీరు అనుకున్న దానికంటే నాలుగైదు రోజులు ముందే సినిమా తీశాను. ఒక్క రోజు కేటాయించండి.. ఈ క్లైమాక్స్ నచ్చకపోతే వేరేది చూద్దాం అని చెప్పాను. ఆయన ఒప్పుకున్నారు. చివరకు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది అంటూ గుర్తుచేసుకున్నారు.



# మహేష్ బాబు సూపర్ హిట్ సినిమా ఒక్క సీన్ తేడా జరిగితే నన్ను చంపేసేవాళ్లు డైరెక్టర్ కృష్ణవంశీ



మహేష్ బాబు సినిమాలకు తెలుగులో ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. ముఖ్యంగా మురారి సినిమాకు ఉండే క్రేజ్ గురించి తెలిసిందే. ఇందులో మహేష్ అల్లరి, యాక్టింగ్, లుక్స్ అన్నీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇందులోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీ గురించి డైరెక్టర్ కృష్ణవంశీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సినిమా మురారి. 2001లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. అందులో మహేష్ నటన, అల్లరి, లుక్స్ అన్నీ ప్రేక్షకులను ఫిదా చేశాయి. అలాగే డైరెక్టర్ కృష్ణవంశీ టేకింగ్, మణిశర్మ పాటలు సినిమాకు మరో హైలెట్ అయ్యాయి. ఇప్పటికీ ఈ సినిమాకు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఈ సినిమా క్లైమాక్స్ గురించి డైరెక్టర్ కృష్ణవంశీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మురారి సినిమాలో ఒక్క సీన్ తేడా జరిగితే ఖచ్చితంగా తనను చంపేసేవాళ్లని అన్నారు. మురారి షూటింగ్ వేగంగా జరిగిందని.. కానీ పతాక సన్నివేశం ఎలా అనేది తెగడం లేదని అన్నారు. "మనసులో, మైండ్ లో అలజడి కలిగిందని.. క్లైమాక్స్ అస్పష్టంగానే ఉన్నప్పటికీ.. ఒక ఫైట్ తో సినిమాను ముగించాలని లేదని అన్నారు. అద్భుతం జరగాలి.. సరే అని తెగించి ఒక ఆలోచనను పట్టుకున్నా.. తనే చచ్చిపోతున్నానని మురారికి తెలిసిపోయిన తర్వాత తన చావుకీ... బామ్మ మాటకీ ఎదురు వెళ్తాడు.. దైవశక్తికి స్వశక్తికి అడ్డం వేస్తాడు.. కానీ బుల్లిగాడు గునపం దించేశాడు.. బొట్టు బొట్టులో ప్రాణం జారిపోతుంది. అది చూసి వసు స్పృహ తప్పి పడిపోయింది. బుల్లి రక్తం చూసి కంగారొచ్చేసి పారిపోయాడు.... విశాలమైన పొలాల మధ్య లో కనుచూపు మేరలో ఎవరూ లేరు..... తిరిగొస్తానని బామ్మకి మాటిచ్చాడు... స్పృహ లో లేని వసుని అక్కడినుంచి తీసుకెళ్ళి పోవాలి..... ఏ సహాయం లేదు.. రాదు... శరీరం సహకరించడం లేదు... ప్రాణం పోతూపోతూ వుంది... నాకు నేనే .... కూడగట్టుకోవాలి... నేను ఏ తప్పూ చేయునప్పుడు నేనెందుకు లొంగాలి చావైనా సరే నేను తగ్గను అంటూ. అనుకుంటూ నాకు నేనె వున్నానని .... గొప్పగా అనిపించింది కాన్సెప్ట్ అంతా.... ఇక మొత్తం మహేష్ కి ఎక్కించా..... చుట్టూ పంచభూతాలు తప్ప ఎవరూ వుండరు ఏమీ వుండదు.... ప్రాణం పోతున్న నొప్పి, ఎవరూ లేని అసహాయత ,ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి,వసూని తీసుకెళ్ళి పోవాలి... బామ్మ ఆఖరి పూజకి అందుకోవాలి.... చావకూడదు... బతకాలి.. వసూని పెళ్లి చేసుకోవాలి.... తల నిండా చిత్రమైన మంచీ చెడూ ఆలోచనలు... నవ్వొస్తూంది... ఏడుపొస్తోంది... నవ్వాలి.....ఏడవాలి....గంతులెయ్యాలి ... డాన్స్ చేయాలి నొప్పి తో..... నొప్పి ని ఆపుకోవడానికి పాటపాడాలి....అరవాలి... గుర్తొచ్చి మట్టి తో గాయంమీద రాసుకోవాలి...పిచ్చిపిచ్చిగా ...తిక్కతిక్కగా అటూఇటూ తిరగాలి......అమ్మ గుర్తొస్తోంది.. అందరూ గుర్తొస్తున్నారు.... మొత్తానికి వెళ్ళాలి వెళ్ళి తీరాలి... సంకల్పం అంతే..మొత్తం అర్థమయేలా మహేష్ కి వివరించా.... గునపం గుచ్చుకున్న దగ్గర నుంచి ఎక్కడ ఎక్కడ ఏం చేయాలో చిన్న గుర్తులతో చెప్పా... రిహార్సల్ వద్దన్నా... డైరెక్ట్ టేక్ అన్నా.... ఒక సెకన్ నన్ను సూటిగా చూసి రెడీ సార్ అన్నాడు... ఈసీన్ కోసమే రామలింగేశ్వరరావు గారికి మూడు కెమెరాలు కావాలి అడిగా.... ఓకే సార్ అన్నారు... మూడు కెమెరాలు, లైటింగ్ అమరుస్తూ మహేష్ ఒక్కడ్నీ పది నిమిషాలు వదిలేసా.... ఆఖరులో కుండలో నీళ్ళు మొహం మీద ఒంపుకొని దాన్ని విసిరేస్తూ అదుపుతప్పి కింద పడిపోగానే కట్ చెప్పాను .... ఒక్క సారిగా అక్కడున్న వాళ్ళందరూ యూనిట్ అంతా కూడా చప్పట్లహోరు.... ఆగకుండా పదినిమిషాలు...... కొట్టేశాం అని అర్థం అయింది.... ఆర్నెల్ల ఆత్రత,అలజడి కుదుటపడింది..... దటీజ్ మహేష్... ముందు రోజు రాత్రి షూటింగ్ అరటితోట ఫైట్ అయినతరువాత మరుసటిరోజు ఈసీను షూటింగ్.... అప్పటినుండి షూట్ అయ్యేంతవరకు ఏమీ తినొద్దు., మంచి నీళ్ళు,కాఫీ తప్ప... నాకు అప్పటికే రెండవరోజు.... సరే సార్ డైరెక్టర్ గారూ అని రామలింగేశ్వరరావు గారింటి నుంచి వచ్చిన డిన్నర్ క్యారేజీ ని అసిస్టెంట్ లకి పంపించేసాడు.... పస్తున్నాడు ఎఫెక్ట్ కోసం .... చాలా ఎత్తు కి ఎదుగుతాడు... కృష్ణ గారి పేరు ఇంకా పైకెత్తుతాడు అని కనపడి పోయింది" అంటూ ట్వీట్ చేశారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com